RNI: TEL TEL /2019/12836

# అభ్యుదయం

The Pride of Telugu national daily



Wanted Reporters
తెలుగు రాష్ట్రాల్లో
నియోజక వర్గాల వారిగా
విలేఖరులు కావలెను
తెలంగాణ :- 9700026263
ఆంధ్రప్రదేశ్:- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ మంగళవారం 18-8- 2026 సంపుటి : 6 సంచిక : 188 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00

## ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకురండి



2లో

-అసెంబ్లీ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి
-చర్చల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి
-నాదెండ్ల మనోహర్

## గిరిజనులను భయపెట్టేందుకు ప్రతిపక్షం అబద్ధపు ప్రచారం



2లో

- 1/70 చట్టం రద్దు చేస్తామనడం పూర్తిగా అవాస్తవం
- గిరిజనుల భూములను కాపాడటం ప్రభుత్వ బాధ్యత
- మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

# తెలంగాణలో సర్ జాబితా విడుదల

- 92.86 లక్షల మందికి నోటీసులు
- 78.30 శాతం ఎన్యూమరేషన్ పత్రాలు స్వీకరణ
- 2.73 శాతం మంది చనిపోయినవారిగా గుర్తింపు
- సుమారు 60 లక్షల మంది అనామలీస్ ఓటర్లు
- ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు అభ్యంతరాల స్వీకరణ
- అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితాను విడుదల
- అనామలీస్ జాబితాలో 60.50 లక్షల మంది
- ఎన్యూమరేషన్ ఫారాల్లో పూర్తి వివరాలివ్వనివారు 32.36 లక్షలు
- వీరంతా సరైన ఆధారాలు సమర్పించేందుకు సెప్టెంబరు 16 వరకు గడువు
- సర్ ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసిన ఎన్నికల సంఘం ఫారం సమర్పించని వారికి మరో అవకాశం
- అర్హులందరికీ ఓట్లు: సీఈవో సుదర్శన్‌రెడ్డి



హైదరాబాద్, **అభ్యుదయం**

తెలంగాణలో చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియలో 92.86 లక్షల మంది ఓటర్ల వివరాలు సరిగా లేవని గుర్తించినట్లు ఎన్నికల సంఘం ప్రధానాధికారి (సీఈవో) సుదర్శన్ రెడ్డి తెలిపారు. వారికి త్వరలో నోటీసులు జారీచేయనున్నటు చెప్పారు. సర్ ఓటరు ముసాయిదా జాబితాను సోమవారం ఆయన విడుదల చేశారు. ఓటరు జాబితాలో పేర్లు ఉన్నప్పటికీ గత రికార్డులతో అనుసంధానం (మ్యాపింగ్) చేసే క్రమంలో ఓటరు పేరు, తల్లి, తండ్రి పేర్లలో తేడాలు, చిరునామా సరిగా లేకపోవడం వంటి కారణాలతో 60,50,918 మందిని అనామలీస్ క్యాటగిరీలో చేర్చారు. వీరితోపాటు ఎన్యూమరేషన్ ఫారాల్లో మూడు కాలమ్స్ నింపకపోవడం, సమగ్రంగా వివరాలు నమోదు చేయని 32,36,659 మందికి నోటీసులు జారీచేయనున్నారు. వీరు సరైన ధ్రువీకరణ పత్రాలు సమర్పిస్తే తుది ఓటరు జాబితాలో చేర్చుతారు. రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లకు

మిగతా 2లో

## వచ్చే ఏడాది డిసెంబరు 9వ తేదీలోగా ఆస్పత్రులన్నీ పూర్తి

- వచ్చే ఏడాది డిసెంబరు 9 నాటికి అన్నీ పూర్తి చేస్తా
- ఉస్మానియా, మరో 3 అందుబాటులోకి తెస్తాం
- పేదల ఆరోగ్యం మా బాధ్యతగా భావిస్తున్నాం
- కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా నిర్వహిస్తాం
- ఆస్పత్రులు మీరే కడితే ఎందుకు ప్రారంభించలేదు?
- కేసీఆర్ టెంకాయ కొట్టి నిధులు, నిర్మాణం మరిచారు
- చెన్నారెడ్డి టిమ్స్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్
- బీఆర్ఎస్ హయాంలో రూ.70 కోట్లే.. మేం ఇచ్చింది రూ.845 కోట్లు: డిప్యూటీ సీఎం భట్టి



## 36 ప్రాజెక్టులతో ఇరిగేషన్ క్యాలెండర్ విడుదల చేశాం

- రానున్న 3ఏళ్ళలో గోదావరి డెల్టా ఆధునీకరణ పనులు పూర్తి చేస్తాం
- మే-2027 నాటికి శంకరగుప్తం డ్రైన్ పనులు పూర్తి కానున్నాయి
- అసెంబ్లీలో మంత్రి జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు



2లో

# 22ఎ భూములపై ఆందోళన వద్దు

- అధికారుల తప్పిదం వల్లనే ఇలా జరిగింది
- అందుకు ప్రజలను క్షమాపణలు కోరుతున్నాం
- నిషేధిత జాబితా నుంచి భూములను తొలగిస్తాం
- టోల్‌ఫ్రీ నంబర్ 18005994788కు సంప్రదించాలి
- ప్రజలను ఆఫీసులకు తిప్పే అధికారులపై చర్యలు తీసుకుంటాం
- మీడియా సమావేశంలో రెవెన్యూమంత్రి పొంగులేటి వివరణ



హైదరాబాద్, **అభ్యుదయం**

ప్రైవేటు వ్యక్తుల ఆస్తికి ఆటంకం కలిగించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రైవేటు భూమిని 22ఏలో పెట్టారంటూ మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల నుంచి 750 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో పొంగులేటి మాట్లాడుతూ.. అధికారుల పొరపాటు వల్ల ఇలా జరిగిందన్నారు. 22ఏ భూములపై నాలుగు జిల్లాల్లోని అధికారులతో

మిగతా 2లో

# డబ్బులు దండుకోవడానికే నిషేధిత జాబితా

- ప్రజల్లో గందరగోళం రేపిన 22ఎ జాబితా
- సీలింగ్ చట్టం ఎత్తేశాక మళ్లీ ఎందుకొచ్చింది
- సిఎం రేవంత్ ఇల్లు ఏ జాబితాలో వచ్చాకనే చురుకు
- పాలనపై పట్టు లేదనడానికి ఇదే పెద్ద నిదర్శనం
- మీడియా సమావేశంలో ప్రభుత్వ తీరుపై హరీష్ ఆగ్రహం

హైదరాబాద్, **అభ్యుదయం**

రాష్ట్రంలో 22ఎ సెక్షన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా భూములను నిషేధిత జాబితాలో పెట్టి ప్రజలను తీవ్ర గందరగోళానికి, అయోమయానికి గురిచేస్తోందని.. బిఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. ఎవరి భూమి 22ఎలో ఉందో, ఎవరిది లేదో తెలియక రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారని మాజీ హరీశ్ రావు తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 1999లోనే అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని రద్దు చేశారు. మన రాష్ట్రంలో 2008లో అప్పటి ముఖ్యమంత్రి



## డీఎస్సీపై మాట్లాడే నైతిక హక్కు వైకాపాకు లేదు

- ఐదేళ్లు యువత జీవితాలతో చెలగాటమాడి ఇప్పుడు నీతులు చెబుతారా?
- డీఎస్సీని అడ్డుకునేందుకు 300 కోర్టు కేసులు వేసిన చరిత్ర వైకాపాది
- దమ్ముంటే చర్చకు రండి.. ప్రతి అంశానికి ఆధారాలతో సమాధానం చెబుతాం



2లో

అభ్యుదయం
The Pride of Telugu national daily
మంగళవారం18-8-2026

## రూ.500 కోట్లతో ఎంజేపీలకు శాశ్వత భవనాలు

ప్రశ్నలకు మంత్రి సవిత సమాధానాలిచ్చారు. నాణ్యమైన విద్యను అందిస్తున్న బీసీ గురుకులాలకు విపరీతమైన డిమాండ్ ఉందన్నారు. రూ.500 కోట్ల సాస్కి నిధులతో ఎంజేపీ బీసీ గురుకులాల భవనాలు నిర్మించాలని నిర్ణయించామన్నారు.ఈ ఏడాది కొత్తగా 10 బీసీ గురుకులాలు స్థాపించామని, వాటిలో 5 రాయలసీమలో, మరో 5 ఉత్తరాంధ్రలో నెలకొల్పామని తెలిపారు. ఆరు బీసీ బాలికల గురుకులాలను జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేశామన్నారు. బీసీ బాలికల డ్రాపౌట్ల నివారణకు జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేశామన్నారు. 50 మంది విద్యార్థుల కంటే తక్కువగా ఉన్న బీసీ హాస్టళ్లను గురుకులాల్లో విలీనం చేస్తున్నామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తరవాత ఏపీలో 32 బీసీ గురుకులాలు మాత్రం ఉన్నాయని, 2014-19 మధ్య 75 బీసీ గురుకులాలను సీఎం చంద్రబాబు ఏర్పాటు చేశారని మంత్రి సవిత గుర్తు చేశారు. వాటిలో 25 ఎంజేపీలకు శాశ్వత భవనాల కోసం రూ.40 కోట్లను ఆనాడు మంజూరుచేయగా, 70 నుంచి 80 శాతం మేర పనులు సైతం పూర్తయ్యాయని అన్నారు. తరవాత వచ్చిన ప్రభుత్వం బీసీ గురుకులాలను పట్టించుకోకుండా గాలి కొదిలేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అసంపూర్తి గా నిలిచిపోయిన భవనాలకు నిధులు మంజూరు చేసిందన్నారు.గోనబావి, మడకశిర, రొద్దం, పులివెందుల సహా పలు ప్రాంతాల్లో ఉన్న గురుకులాల పనులు పున:ప్రారంభించామని, త్వరలోనే వాటిని పూర్తి చేసి బీసీ బిడ్డలకు అంకితం చేస్తామని తెలిపారు.

## డబ్బులు దండుకోవడానికే నిషేధిత జాబితా

వైఎస్ రాజశేఖరరెడ్డి ఆ చట్టాన్ని పూర్తిగా ఎత్తేశారు. కానీ ఆనాడు సీలింగ్ పరిధి నుంచి బయటపడి, క్లియర్ అయిన భూములను కూడా ఈ ప్రభుత్వం ఇప్పుడు మళ్లీ తీసుకొచ్చి సీలింగ్ యాక్ట్ కింద 22ఎలో పెట్టడం ఏ రకమైన న్యాయం..ఈ ప్రభుత్వానికి కనీస అవగాహన, పాలనపై పట్టు లేదనడానికి ఇదే నిదర్శనమన్నారు. ఏకంగా ఎయిర్‌పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డు లాంటి ప్రభుత్వ భూములను కూడా 22ఎ నిషేధిత జాబితాలో పెట్టారంటే ఈ అధికారుల పనితీరు ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. హైదరాబాద్ నగరంలో లక్షలాది ప్రాపర్టీలను రాత్రికి రాత్రి ప్రొహిబిషన్ లిస్ట్‌లో చేర్చారు. శ్రీనగర్ కాలనీ సర్వే నంబర్ 8, 9లలో గత 20 ఏళ్లుగా ఇళ్లు కట్టుకుని ప్రశాంతంగా నివసిస్తున్న ప్రజల ప్రాపర్టీలను కూడా ఇప్పుడు 22ఎలో పెట్టడం దుర్మార్గం. 30 ఏళ్ల క్రితం కొనుక్కున్న అపార్ట్‌మెంట్ ఎ÷-లాట్లను కూడా నిషేధిత జాబితాలో పెడితే ఆ ప్రజలు ఇప్పుడు ఎక్కడికి పోవాలని హరీశ్ రావు ప్రశ్నించారు. తమ ప్రాపర్టీ 22ఎలో ఉందన్న విషయం చాలామంది సామాన్యులకు తెలియడం లేదు. తీరా రిజిస్ట్రేషన్ కోసం చలాన్లు కట్టి, డబ్బులు చెల్లించిన తర్వాత.. చివర్లో మీ భూమి 22ఎ లో ఉందని చెప్పి రిజిస్ట్రేషన్ ఆపేస్తున్నారు. పైగా రిజిస్ట్రేషన్ కోసం కట్టిన చలాన్ డబ్బులు కూడా వాపస్ ఇవ్వకుండా ప్రభుత్వం ప్రజల సొమ్మును నిలువునా దోచుకుంటోందని మండిపడ్డారు. గతంలో ప్రభుత్వం నుంచి అధికారికంగా ఔక్షఅ వచ్చిన భూములకు బ్యాంకులు కూడా లోన్లు ఇచ్చాయి. ఇప్పుడు అవే భూములను తీసుకొచ్చి 22ఎ లో పెట్టడంతో అటు ప్రజలు, ఇటు బ్యాంకులు ఇద్దరూ ఆగం అవుతున్నారు. బంజారాహిల్స్ హౌసింగ్ సొసైటీ లాంటి ప్రాంతాలను సైతం ప్రొహిబిషన్ లో పెట్టారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు హరీశ్ రావు. 22ఎ అనేది ఈ ప్రభుత్వానికి ప్రజలను అడ్డగోలుగా దోచుకునే ఒక ఆయుధంగా మారిందన్నారు.

రెవెన్యూ శాఖలో ఏ పని కావాలన్నా, 22ం నుంచి భూమిని బయటకు తీయాలన్నా 30 శాతం కమీషన్ ఇవ్వాలనేది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం. 30 శాతం కమీషన్ లేనిదే రెవెన్యూ శాఖలో ఒక్క ల్ కూడా కదలడం లేదు. చివరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు కూడా 22ఎ ప్రొహిబిషన్ లిస్ట్‌లో ఉందంటే ఆశ్చర్యం కలుగుతోంది. తన సొంత ఇంటికి సెగ తగిలే సరికి ప్రభుత్వంలో హడావిడి మొదలైందన్నారు హరీశ్ రావు. మీకు చురుకు తగిలితేనే కానీ సామాన్యుల బాధలు పట్టవా.. ? స్వయంగా ముఖ్యమంత్రి పరిస్థితే ఇలా ఉంటే, ఇక రాష్ట్రంలో సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి..? వాళ్ల గోడు ఎవరు వినాలి. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉంది ఈ ప్రభుత్వ తీరని హరీశ్ రావు ఎద్దేవా చేశారు.

## తెలంగాణలో సర్ జాబితా విడుదల




గాను 2,64,87,213 మంది ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించారు. ఈ నెల పదోతేదీ వరకు పూర్తిచేసిన ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రకారం.. మొత్తం ఓటర్లలో ఫారాలు సమర్పించని 73.39 లక్షల మందిని ఏఎ?సడీడీ క్యాటగిరీలో చేర్చారు. వీరిలో శాశ్వతంగా చిరునామా మారినవారు 45,18,963 మంది, మరణించిన వారు 9,22,229 మంది, రెండుచోట్ల ఓటరుగా నమోదైనవారు 6,70,203 మంది ఉన్నారు. మిగిలిన 11,25,546 మంది నమోదిత చిరునామాలో లేకపోవడం, బీఎల్‌వోలు వెళ్లినప్పుడు అందుబాటులో లేకపోవడంతో ఎన్యూమరేషన్ ఫారాలు పొందలేదు. వీరికి మరో అవకాశం ఇవ్వనున్నట్లు సీఈవో తెలిపారు. వీరితోపాటు ఇతర క్యాటగిరీల్లోని 1,02,294 మందికి కూడా ఫారం 6ఏ ద్వారా ఓటరుగా నమోదు చేసుకునేందుకు వీలు కల్పించనున్నారు.

ముసాయిదా జాబితా ప్రచురణ తర్వాత గత ఎస్ఐఆర్ జాబితాతో వివరాలు సరిపోలని వారికి సంబంధించిన అంశాలను ఈఆర్‌వోలు పరిశీలిస్తారు. అవసరమైతే వారికి నోటీసులు జారీచేసి, వారి జాబితాలను సంబంధిత కార్యాలయాలు, పోలింగ్ కేంద్రాలు, డీఈవో వెబ్ సైట్లలో ప్రదర్శిస్తారు. నోటీసులు ఇవ్వకుండా ముసాయిదా ఓటరు జాబితాలో ఉన్న వ్యక్తి పేరును నేరుగా తొలగించడానికి వీల్లేదు.

# డీఎస్సీపై మాట్లాడే నైతిక హక్కు వైకాపాకు లేదు

అమరావతి, ఐదేళ్ల పాటు అధికారంలో ఉండి నిరుద్యోగ యువతకు మెగా డీఎస్సీ పేరుతో ఆశలు చూపి, చివరకు వారిని నట్టేట ముంచిన వైకాపాకు, నాటి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు ఇప్పుడు డీఎస్సీ నియామకాలపై మాట్లాడే కనీస నైతిక హక్కు లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శాసనమండలిలో డీఎస్సీపై చర్చ సందర్భంగా బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలకు మంత్రి అచ్చెన్నాయుడు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. విద్యాశాఖ మంత్రిగా ఉండి నిరుద్యోగ యువతకు ఒక్క మెగా డీఎస్సీ కూడా ఇవ్వలేకపోయిన బొత్స సత్యనారాయణ ఈరోజు డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ నీతులు మాట్లాడటం సిగ్గుచేటు. ఐదేళ్లు యువత జీవితాలతో ఆడుకున్న మీరా ఇప్పుడు నిరుద్యోగుల గురించి మాట్లాడేది? అని నిలదీశారు. 2019 నుంచి 2024 వరకు వైకాపా అధికారంలో ఉండి మెగా డీఎస్సీ ఇస్తామని నిరుద్యోగ యువతకు ఆశలు కల్పించిందని, ఆ ప్రకటనలను నమ్మి వేలాది మంది యువత అప్పులు చేసి మరీ శిక్షణ తీసుకుని, ఏళ్ల తరబడి రాత్రింబవళ్లు చదివారని మంత్రి పేర్కొన్నారు. చివరకు నోటిఫికేషన్ ఇవ్వకుండా వారి ఆశలను అడియాసలు చేసి, భవిష్యత్తుతో చెలగాటమాడారని మండిపడ్డారు.

నాటి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన బొత్స సత్యనారాయణ ఈ వైఫల్యానికి సమాధానం చెప్పాలి. అధికారంలో ఉన్నప్పుడు చేయాల్సింది చేయకుండా, ఇప్పుడు పెద్దల సభలో నిలబడి డీఎస్సీపై ప్రశ్నలు సంధించడం రాజకీయ ద్వంద్వ వైఖరి కాదా? అని ప్రశ్నించారు.

## నెలాఖరులోగా వెలిగొండ,పోలవరం కెనాళ్ల ప్రారంభం

అమరావతి,ఆగస్ట్14 ఆగస్టు నెలాఖరులోగా వెలిగొండ, పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాళ్లను ప్రారంభించి నీరందిస్తామని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ నెల 17 నుంచి 24వ తేదీ వరకు వెలిగొండ నిర్వాసితులకు పెండింగ్ పరిహారం రూ.600 కోట్లు చెల్లిస్తామని వెల్లడించారు. గొడ్డలి పార్టీ ఐదేళ్లపాటు విధ్వంసం చేసిన ఇరిగేషన్ రంగానికి ప్రస్తుతం పునర్జీవం పోస్తూ ముందుకెళ్తున్నామని మంత్రి పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టులో 77 శాతం పనులు పూర్తయ్యాయని, ఆ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగానూ తీర్చిదిద్దుతామని మంత్రి నిమ్మల చెప్పారు. పోలవరం నుంచి భద్రాచలం వరకు రివర్ బేస్డ్ పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలన్నది సీఎం చంద్రబాబు ఆలోచన అని తెలిపారు. పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ నీటిని ఈ నెలాఖరులోగా అనకాపల్లికి తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కెనాల్ ద్వారా ఉత్తరాంధ్రకు పుష్కలంగా నీరందుతుందని మంత్రి భరోసా ఇచ్చారు. డేటా సెంటర్లు, ఇతర పారిశ్రామిక అవసరాలకు మూడు టీఎంసీల నీటిని లెఫ్ట్ మెయిన్ కెనాల్ ద్వారా అందిస్తే సరిపోతుందని తెలిపారు. రానున్న రోజుల్లోనూ ప్రాధాన్యంగా భావిస్తున్న 36 ప్రాజెక్టులను షెడ్యూల్ ప్రకారం పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా తాగునీటికి మాత్రమే తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకురండి

అమరావతి,అసెంబ్లీ సమావేశాల్లో ప్రజల తరఫున జనసేన బలమైన గొంతు వినిపించాలి. అసెంబ్లీ జరిగే ప్రతి నిమిషం విలువైనదే. ప్రజలకు సంబంధించిన సమస్యలను, ఇబ్బందులను ప్రజాప్రతినిధులుగా బాధ్యతగా సభ ముందుకు తీసుకురావాలి. వివిధ అంశాలపై జరిగే చర్చల్లో జనసేన పార్టీ ప్రజాప్రతినిధులంతా పాల్గొనాలని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖామంత్రి, జనసేన లెజిస్లేచర్ పార్టీ డిప్యూటీ లీడర్ నాదెండ్ల మనోహర్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సూచించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి తీవ్ర జ్వరం ఉండటం మూలంగా సభకు హాజరు కాలేకపోతున్నారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి అందించే సూచనలు అనుసరిస్తూ సభా కార్యక్రమాలలో పాలుపంచుకుందాము అన్నారు. శాసనసభ వర్షకాల సమావేశాలు సోమవారం మొదలైన సందర్భంగా సభలో జనసేన పార్టీ అనుసరించాల్సిన వ్యూహం, సభ్యులు వ్యవహరించాల్సిన తీరుపై జనసేన లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ నాగబాబు తో కలిసి మనోహర్ సోమవారం అసెంబ్లీలోని జేఎల్పీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను సభ దృష్టికి తీసుకురావడం ద్వారా పరిష్కారం దొరుకుతుంది.

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకంలో సభలో జనసేన సభ్యులందరం హుందాగా, క్రమశిక్షణగా నడుచుకోవాలి. చర్చ సందర్భంగా ప్రతి విషయం మీద లోతుగా అధ్యయనం చేసి సభలో మాట్లాడాలి. అలాగే నియోజకవర్గాల్లోని ప్రధాన సమస్యలను పరిష్కరించేలా ప్రజల గళం కావాలి.

# వచ్చే ఏడాది డిసెంబరు 9వ తేదీలోగాఆస్పత్రులన్నీ పూర్తి

హైదరాబాద్ వచ్చే ఏడాది డిసెంబరు 9వ తేదీలోగా రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రధాన ఆస్పత్రులన్నీ పూర్తిచేసి ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఉస్మానియా ఆస్పత్రితోపాటు అల్వాల్, ఎల్బీనగర్, వరంగల్ ఆస్పత్రులను ప్రతీ ఆరు నెలలకు ఒకటి చొప్పున ప్రారంభిస్తామన్నారు. సోమవారం ఆయన సనత్ నగర్‌లో నిర్మించిన డాక్టర్ మర్రి చెన్నారెడ్డి టిమ్స్ ఆస్పత్రిని ప్రారంభించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో కలిసి ఆస్పత్రి అంతా తిరుగుతూ వారితో ఒక్కో బ్లాక్ ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా ఆయన సురక్షితమైన ఆహారం, నాణ్యమైన మందులే లక్ష్యంగా పనిచేసే 'టీజీ సేఫ్' అనే వ్యవస్థను, క్యూర్ పరిధిలో 145 అర్బన్ పీహెచ్‌సీలను ఆరోగ్య దీపిక పాలీ క్లీనిక్‌లుగా బలోపేతం చేస్తూ సేవలను ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్ టిమ్స్‌లు, వరంగల్, ఉస్మానియా ఆస్పత్రులు తామే కట్టినట్లుగా బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేసుకుంటున్నారని ప్రస్తావించారు. మీరే కడితే రిబ్బన్ కట్ చేయనికి సమయం దొరకలేదా? అని ఎద్దేవా చేశారు. పదేళ్లు చంద్రశేఖర్‌రావు ముఖ్యమంత్రిగా, హరీశ్ ఆరోగ్య మంత్రిగా ఉన్నారు కదా? మీరు ఎందుకు వాటిని ప్రారంభించలేక పోయారు? అని ప్రశ్నించారు. ఉస్మానియా ఆస్పత్రి నిర్వీర్యం చేసి కూల్చాలని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నిస్తే గోషామహల్‌లో 30 ఎకరాలలో రూ.2,700 కోట్లతో 2 వేల పడకల మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ని తాము నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. సనత్ నగర్, అల్వాల్, ఎల్బీనగర్ టిమ్స్‌లకు, వరంగల్ ఆసుపత్రికి బీఆర్ఎస్ వాళ్లు టెంకాయలు కొట్టి నిధులు, నిర్మాణం మరిచి పోయారంటూ ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. కేటీఆర్ పగటి వేషగాడిలాగా టిమ్స్‌కు వచ్చి తాము కష్టపడి కడితే రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తున్నాడని ఆరోపణలు చేశారని ప్రస్తావించారు.బీఆర్ఎస్ వాళ్లు జీఓలిచ్చి టెంకాయలు మాత్రమే కొట్టి ఫామ్‌హచి?సలు కట్టుకున్నారని ఎద్దేవా చేశారు. వెయ్యి ఎకరాల్లో ఎర్రవల్లి ఫార్మ్‌హౌస్ కట్టుకుంటే ఒక్క రోజైనా ఆలస్యమైందా? జన్వాడలో వంద ఎకరాల్లో వైట్ హౌస్ లాంటి ఫార్మ్‌హౌస్ కట్టుకున్నావ్ ఒక్క రోజైనా ఆలస్యమైందా.? మీ చెల్లెలు శంకరపల్లిలో, మీ బావ మోయినాబాద్‌లో ఫార్మ్‌హచి?సలు కట్టుకున్నారు ఎప్పుడైనా ఆగాయా? అని ప్రశ్నించారు. పేదలకు అందించే ఒక్క హాస్పిటల్‌ను పదేళ్లలో కట్టి ప్రారంభించారా? ఆత్మపరిశీలన చేసుకోకుండా, సమాజం గమనిస్తుందన్న సిగ్గు కూడా లేకుండా నోటికివచ్చిన అబద్ధాలతో బతకాలని చూస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం సంపాదించిన లక్ష కోట్ల రూపాయల్లో వెనుకబడిన నియోజకవర్గాల అభివృద్ధికి కనీసం 10-20 కోట్లు ఖర్చు పెడితే చేసిన పాపాలు కొంతైనా తగ్గుతాయని అన్నారు. సోషల్ మీడియా ప్రచారంతో, బంట్రోతులు కట్టే ఫ్లెక్సీలతో ఆ కుటుంబాన్ని ఎవరూ నమ్మరని అన్నారు. 2034 వరకు కేసీఆర్ కుటుంబం ఆత్మపరిశీలన లేకుండా ఇలాగే ఉండాలని తాను కోరుకుంటానని, అప్పుడే తన పని సులువు అవుతుందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. నర్సింగ్ విద్యను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నామని, జర్మనీ, జపనీస్, కొరియన్ భాషలు నేర్చుకుంటే ఆయా దేశాల్లో లక్షల ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు మన కోసం ఎదురు చూస్తున్నాయని చెప్పారు. పేదల వైద్యాన్ని ప్రభుత్వం తమ బాధ్యతగా భావించిందని, అందుకే, గతంలో ఎన్నడూ లేనివిధఃగా 16 వేల వైద్య నియమకాలు చేపట్టామని తెలిపారు. పేదలు కార్పొరేట్ ఆస్పత్రిలో చేరితే ఆస్తులు అమ్మినా సరిపోని పరిస్థితి ప్రస్తుతం దేశంలో ఉందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

# ౨౨ఎ భూములపై ఆందోళన వద్దు

కలిసి చర్చించాం. గతంలో ఆ భూములు యూఎల్‌సీ జాబితాలో ఉన్నాయి. నిషేధిత జాబితాను అప్‌డేట్ చేయడంలో పొరపాటు జరిగిందన్నారు. అధికారుల తరఫున క్షమాపణలు కోరుతున్నానని మంత్రి అన్నారు. ప్రైవేట్ ఆస్తుల్ని 22ఏ జాబితా నుంచి త్వరలోనే తొలగిస్తాం. దీనికి సంబంధించి ఫిర్యాదులు ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ 18005994788కు సంప్రదించాలన్నారు. భూములకు సంబంధించి అన్నీ సక్రమంగా ఉన్నవారు ఆందోళన చెందవద్దని పొంగులేటి అన్నారు. 22ఎ వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్షమాపణలు చెప్పారు. దీన్ని బూచిగా చూపి ప్రజలను ఆఫీస్‌ల చుట్టూ తిప్పితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ వ్యవహారంలో సత్వర కేసుల పరిష్కారం కోసం ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. జెన్యూన్ కేసుల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 18005-994788కి ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. మేడ్చల్ జిల్లాలో అత్యధికంగా 511 అప్లికేషన్లు, రంగారెడ్డి జిల్లాలో 146 అప్లికేషన్లు వచ్చాయి. హైదరాబాద్‌లో 49, సంగారెడ్డిలో 38 అప్లికేషన్లు వచ్చాయి. ప్రైవేటు




భూమిని 22-ఎ కింద పెట్టారని 757 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇవన్నీ 22-ఎ జాబితాలోకి ఎందుకు వచ్చాయనే అంశంపై చర్చించాం. ప్రైవేటు ఆస్తుల యజమానులను ఇబ్బందిపెట్టాలనే ఉద్దేశం మాకు లేదు. గ్రౌండ్ రియాలిటీ ఎలా ఉందనే అంశంపై సమీక్షించాం. న్యాయంగా ఉన్నవాటిని త్వరలోనే నిషేధిత జాబితా నుంచి తొలగిస్తాం'..

ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు. కోర్టులకు వెళ్లాల్సిన పనిలేదు. అధికారులకు అప్లికేషన్స్ ఇస్తే చాలని మంత్రి వివరించారు. న్యాయబద్ధమైన మీ ఆస్తులకు తొంద రగా క్లియరెన్స్ అభిస్తుంది. ప్రజలు ఆందోళన చెందవద్దు

## గిరిజనులను భయపెట్టేందుకు
## ప్రతిపక్షం అబద్ధపు ప్రచారం

అమరావతి ఆగష్టు,17: గిరిజనుల భూముల రక్షణకు కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మరియు స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పష్టం చేశారు. 1/70 చట్టాన్ని రద్దు చేస్తామంటూ ప్రతిపక్షం చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని తెలిపారు. గిరిజనులను మభ్యపెట్టి, భయపెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి మాట్లాడుతూ.. గిరిజనుల భూ సంరక్షణ కోసం అమల్లో ఉన్న 1/70 చట్టాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.

వారి భూములకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.అసెంబ్లీలో గిరిజనుల సమస్యలపై ప్రశ్నలు వేసి, సమాధానాలు వినేందుకు సభకు రాకుండా బయట గిరిజనులను రెచ్చగొట్టడం ఎంతవరకు సమంజసమని మంత్రి ప్రశ్నించారు.

# ఆనాటి మాధవపురం.. ఈనాడు మాదాపురం.

## అంచలంచెలుగా అభివృద్ధి.



ఆగస్టు 17 శేర్లింగంపల్లి ప్రతినిధి:
రంగారెడ్డి జిల్లాలోని మాదాపూర్ పేరును ప్రత్యేకంగా ఒక్క వ్యక్తి పెట్టలేదని స్థానిక చరిత్ర చెబుతోంది.ఈ ప్రాంతాన్ని పూర్వం మాధవ పురం అని పిలిచేవారు. కాలక్రమేణా నోటిమాటలో జరిగిన మార్పుల వల్ల అది 'మాదాపూర్'గా మారింది.పేరు వెనుక ఉన్న కథమాధవ పురం: 'మాధవుడు' అంటే శ్రీకృష్ణుడు, 'పురం' అంటే గ్రామం.భక్తి విశ్వాసాలు: పూర్వం ఈ ప్రాంతంలో నివసించే గ్రామీణులు శ్రీకృష్ణుడిని ఎక్కువగా పూజించేవారు.పేరు: అలా ఆ గ్రామానికి మాధవ పురం అని పేరు వచ్చింది. కాలక్రమేణా ఆ పేరు కాస్త వాడుకలో మారి మాదాపూర్‌గా రూపాంతరం చెందింది. 1990ల వరకు ఇది చిన్న గ్రామంగా ఉండేది. అప్పటినుండి అంచలంచెలుగా అభివృద్ధి చెందుతూ వచ్చింది.తెలంగాణ జిల్లాల పునర్వ్యవస్థీకరణకు ముందు ఈ గ్రామం పాత రంగారెడ్డి జిల్లాలోని శేరిలింగంపల్లి మండలంలో ఉండేది.హైటెక్ సిటీ,మాదాపూర్ఐటీకి కేరాఫ్ అడ్రస్ మాదాపూర్. హైటెక్ సిటీతో పాటు పేరెన్నికగన్న ఐటీ కంపెనీలు, స్టార్‌హోటల్స్, హాస్పిటల్స్‌లు ఎన్నో మాదాపూర్‌లో ఉన్నాయి. ఐటీ, బీపీఓ హబ్‌గా ఉంది.రియాల్టీ ఇండస్ట్రీకి కనకవర్షం కురిపిస్తోంది. మన రాష్ట్రంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి నిలయమైన సైబర్ టవర్స్ మాదాపూర్‌కే తలమానికం. అంతర్జాతీయ సదస్సులకు వేదికైన హైటెక్స్ మాదాపూర్‌కు గుండెకాయలాంటిది.కళానైపుణ్యాలను మెరుగుదిద్దే శిల్పకళావేదికా ఈ ప్రాంతంలోనే ఉంది. ఐటీ, బీపీఓ దిగ్గజాలైన టీసీఎస్, మహీంద్రాసత్యం, పట్నీకంప్యూటర్స్, గూగుల్ ఇండియా, విప్రో, ఎసెంచర్, ఇన్ఫోటెక్, వ్యాల్యూ ల్యాబ్స్ కంపెనీలు మాదాపూర్ తలరాతనే మార్చేశాయి. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రావడంతో ఆసియాలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన ప్రాంతంగా మాదాపూర్‌ను చెప్పొచ్చు.శిల్పారామం వద్ద ఋషి ప్రతిరూపం1990కి ముందు ఓ కుగ్రామంగా ఉన్న మాదాపూర్ అంటే రాళ్ళూరప్పలూ,జనసంచారం లేక పిచ్చిమొక్కలు పెరగడంతో ఈ ప్రాంతం ఒక అటవీ ప్రాంతంగా



తలపించేది. కనీస మౌలిక సదుపాయాలు కూడా లేకపోవడంతో ఈ ప్రాంతంలో ఉండేందుకు జనం జంకేవారు. దీంతో ఓల్డ్ ముంబాయి హైవే పక్కనే ఉన్నప్పటికీ... మాదాపూర్‌కు డిమాండ్ అంతంత మాత్రమే.. అయితే హైటెక్ సిటీ రాకతో గత రెండు దశాబ్దాల్లో వేగంగా అభివృద్ధి చెంది మాదాపూర్ పరిస్థితిని ఒక్కసారిగా మార్చేసింది. అంతకుముందు 20 వేల రూపాయలు కూడా పలకని ఎకరం భూమి... ప్రస్తుతం కోట్ల రూపాయలు పలుకుతోంది.ఐటీ రంగం ఈ ప్రాంతంలో ఎంత వేగంగా విస్తరించిందో అంతకు ఎన్నోరెట్లు రియల్ ఎస్టేట్ రంగం వృద్ధి చెందింది. మౌలిక సదుపాయాలు ఒక్కసారిగా మెరుగవ్వడం, ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్స్, హోటల్స్, ఐటీ కంపెనీస్ ఇలా ఒక్కటేమిటి... ప్రతి ఒక్క రంగం చూపు మాదాపూర్‌పైనే పడింది. ఎన్ని కోట్ల రూపాయలైనే గుమ్మరించి. ఇక్కడ స్థలం కొనుక్కోవడానికి అనేక సంస్థలు ఆసక్తిచూపుతున్నాయి. దీంతో ఈ ప్రాంతంలో రిటైల్ భూమ్ ఒక్కసారిగా పెరిగింది.

దేశవ్యాప్తంగా రియాల్టీ రంగం నెమ్మదించినప్పటికీ నా రూటే సెపరేట్ అన్నట్టుగా ఉంది. మాదాపూర్ పరిస్థితి.




డిమాండ్ అధికంగా ఉండటంతో రియాల్టీ స్లో డౌన్ మంత్రం మాదాపూర్‌పై పనిచేయలేదు. సరికదా డిమాండ్‌ను మరింత పెంచింది. ప్రస్తుతం రియల్ ఎస్టేట్ వెంచర్స్‌లో ప్లాట్స్ హాట్ కేకుల్లా అమ్ముడు పోతున్నాయి. ఈ ప్రాంతంలో స్క్వేర్ ఫీట్ 2 వేల 8 వందల నుంచి 4 వేల రూపాయలు పలుకుతోంది. పేరెన్నిక గన్న ఐటీ సంస్థలు రాంకీ, అపర్ణ, ఏలియన్స్, ల్యాంకోలు ఈ ప్రాంతంలో అతిపెద్ద ప్రాజెక్టలను, విలాసవంతమైన గృహాలను నిర్మిస్తున్నాయి. నిర్మాణం సమయంలోనే ఈ ప్రాజెక్టలోని మెజార్టీ ప్లాట్స్ బుక్ అవుతున్నాయి.

ప్రజా రవాణా వ్యవస్థ మెరుగ్గా ఉండటంతో మాదాపూర్‌కు డిమాండ్ అధికంగా ఉంది. ఎంఎంటీసీ ట్రైన్స్ అందుబాటులో ఉండటం. తాజాగా మైట్రోరైల్ ప్రాజెక్ట్ నిర్మాణంలో ఉండటంతో ట్రాన్స్‌పోర్ట్, ఇన్‌ఫ్రా రంగం ఎంతో పటిష్ఠంగా ఉంది. అలాగే ఇన్నర్, ఔటర్ రోడ్లు డెవలప్ కావడంతో ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య చాలా తక్కువగా ఉంది. దీంతో ఎక్కువ మంది ఈ ప్రాంతంలో ప్లాట్లను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు.

# సర్వే నంబర్ 145,163 నిషేధిత భూములు కావు...

### కలెక్టర్ తో జరిగిన సమావేశంలో క్లియర్ చేసిన మంత్రి...





కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 17
ముఖ్యమంత్రి సభలో సమస్యను లేవనెత్తిన ఎంఎల్ఏ మాధవరం కృష్ణారావు..సానుకూలంగా స్పందించి పరిష్కరించిన సీఎం, రెవెన్యూ మంత్రులు... హైదర్ నగర్ తో పాటు అందరికీ దక్కిన అవకాశం... ఇకపై సమస్య కొలిక్కి వచ్చినట్టేనన్నమాధవరం కృష్ణారావు కి ప్రత్యేక ధన్యవాదాలు... మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు.
పట్టుపట్టడం.. పరిష్కరించడం..రెండు తెలిసిన రాజకీయ మేధావి.. కూకట్పల్లి నియోజకవర్గం ప్రజలకు ఏమీ కావాలో వారి సమస్యలు ఎలా పరిష్కరించాలో తెలిసిన ఏకైక నాయకుడు.. రాజకీయ భేషజాలకు పోకుండా ఎక్కడ తగ్గాలో ఎక్కడ నెగ్గాలో తెలిసిన వాడు అందుకే కూకట్పల్లి ప్రజానీకం ఆయనకు అండగా నిలిచింది మూడు సార్లు గెలిపించింది... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్ నగరంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లోని భూములను నిషేధిత జాబితాలో చేర్చింది. అట్టి భూముల్లో అప్పటికే ఇల్లు కట్టుకున్నారు.. స్థలాలు కొన్నవారు నెత్తి నోరు మొత్తుకున్నా వినిపించుకోలేదు. రిజిస్ట్రేషన్లు మొదలుకొని భవన నిర్మాణ అనుమతుల వరకు అన్ని నిలిపివేసింది. దాంట్లోనే కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని హైదర్ నగర్ గ్రామ సర్వే నంబర్లు 145, 163 కూడా ఉన్నాయి. వేలాది ఇల్లులు, అపార్ట్మెంట్లు ఉన్న ఇక్కడి భూములను నిషేధిత జాబితాలో చేర్చడంపై కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పందించారు. పలుమార్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదు. దీంతో రిజిస్ట్రేషన్ కార్యాలయాల శంకుస్థాపన కార్యక్రమం లో మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లారు. పరిష్కరిస్తాము అన్నారు. కానీ కాలేదు. ఇక 12 వ తేదీన ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన సందర్భంగా ఏకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో సభా అధ్యక్షుడిగా నేరుగా ఒకటి రెండు సమస్యలను మాత్రమే ప్రస్తావిస్తూ పరిష్కరించాలని కోరారు. అందులో మొదటిది 22ూా నిషేధిత జాబితాలో ఉన్న హైదర్ నగర్ గ్రామ సర్వే నంబర్ 145, 163 భూములు. దానిని ప్రభుత్వ పెద్దల దృష్టికి ప్రజల సమక్షంలో తీసుకువెళ్లడంతో ప్రభుత్వ పెద్దలు కూడా తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇక తరువాయి 13 వ తేదీన అన్ని కాలనీలు సంక్షేమ సంఘాల పెద్దలతో జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసి వారికి పూర్తిగా సదరు సర్వే నంబర్ల లోని భూములను ఏవిధంగా వారు కొనుగోలు చేశారు గత ప్రభుత్వాలు వారికి ఏవిధంగా అనుమతులు ఇచ్చాయి అనేవి పూసగుచ్చినట్టుగా వివరించారు. సమస్య పరిష్కారానికి కలెక్టర్ సానుకూలత వ్యక్తం చేసేవిధంగా అన్ని అంశాలను వివరించారు. ఇక రెండు రోజుల సెలవు దినాలు ముగిసిన తరువాత రెవెన్యూ మంత్రి పొంగులేటితో జరిగిన కలెక్టర్ల సమావేశంలో హైదర్ నగర్ భూములపై పూర్తి స్థాయిలో కలెక్టర్ వివరణ ఇచ్చారు. ఇక ప్రభుత్వం కూడా తాము నిషేధిత జాబితాలో చేర్చిన భూములపై పట్టు విడిచింది. గతంలో మాదిరిగానే ఇక్కడి భూములలో రిజిస్ట్రేషన్లు భవన నిర్మాణ అనుమతులు జారీ చేసేందుకు సానుకూలత వ్యక్తం చేసింది... ఇది ముమ్మాటికి ప్రజల విజయం. కూకట్పల్లి నియోజకవర్గం ప్రజలు ఎంచుకుని ఎన్నుకున్న నాయకుడి విజయం. మాధవరం కృష్ణారావు సాధించిపెట్టిన విజయం.. ప్రజా సమస్యలను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళితేనే సత్వర పరిష్కారం లభిస్తుందని భావించి అందరూ కూడా ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమానికి ప్రతిపక్షా ఎంఎల్ఏ రాడూ అనుకుంటున్న సందర్భంలో వచ్చాడు.. ప్రజల సమస్యలు మాత్రమే ప్రస్తావించాడు. వాటి పరిష్కారానికి నిలబడ్డాడు.. కలబడ్డాడు.. గెలిచాడు. ప్రజలను గెలిపించాడు.
వసంతనగర్ డివిజన్ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కెపిహెచ్బి డివిజన్ మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు.

# హైదరాబాద్ రన్--2026 సజావుగా నిర్వహణకు సమన్వయ సమావేశం



ఆగస్టు 17 సైబరాబాద్( శేరిలింగంపల్లి)
సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో సమావేశం నిర్వహించారు.హైదరాబాద్ రన్--2026ను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం 2:30 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల వరకు సమన్వయ సమావేశం నిర్వహించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో హైదరాబాద్ రన్--2026కు సంబంధించిన భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, రూట్ ఏర్పాట్లు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు.
సమావేశంలో సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్, డీసీపీ ట్రాఫిక్--× సంక్రాంతి రవి కుమార్, అడిషనల్ డీసీపీ ట్రాఫిక్--× జి. హనుమంతరావు, ఏసీపీ శ్రీ కె. చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సీఎస్సీ సీఈఓ నవేద్ ఖాన్, మాదాపూర్ ట్రాఫిక్ డివిజన్ అధికా రులు, ఎన్ఎండీసీ హైదరాబాద్ రన్నర్స్ నిర్వాహకులు పాల్గొన్నారు.హైదరాబాద్ రన్--2026లో భాగంగా 42 కిలోమీటర్ల ఫుల్ మారథాన్, 21 కిలోమీటర్ల హాఫ్ మారథాన్, 10 కిలోమీటర్ల రన్, 5 కిలోమీటర్ల రన్ నిర్వహించనున్నారు. ఈ రన్‌లు ఆగస్టు 29, 30 తేదీల్లో జరగనున్నాయి.21 కిలోమీటర్ల హాఫ్ మారథాన్, 42 కిలోమీటర్ల ఫుల్ మారథాన్ హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పీపుల్స్ ప్లాజా నుంచి ప్రారంభమవుతాయి. 5 కిలోమీటర్లు, 10 కిలోమీటర్ల రన్‌లు మాదాపూర్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ నుంచి ప్రారంభమై, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గచ్చిబౌలిలో ఉన్న జి.ఎం.సి. బాలయోగి అథ్లెటిక్ స్టేడియం వద్ద ముగుస్తాయి.సమావేశంలో రన్ మార్గాల్లో ట్రాఫిక్ నిర్వహణ, రూట్ ఏర్పాట్లు, పోలీస్ సిబ్బంది బందోబస్తు, భద్రతా చర్యలు, పాల్గొనే రన్నర్లకు అవసరమైన సౌకర్యాలు తదితర అంశాలపై అధికారులు చర్చించారు. ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు, బారికేడింగ్, సైన్ బోర్డులు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టే అంశాలను కూడా సమీక్షించారు .హైదరాబాద్ రన్--2026ను సురక్షితంగా, ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ అన్ని అవసరమైన ఏర్పాట్లు చేపడుతోంది.

# వాన కోసం ఎదురుచూపు... నాగార్జునసాగర్ నీటి పైన ఆశ

### - నీరు లేక కన్నీరు అవుతున్న పల్నాడు రైతులు.



మాచర్ల నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 17 పల్నాడు జిల్లా దిగువ ప్రాంత రైతుల ఆశలపై నీళ్లు చల్లుతోంది. సకాలంలో వర్షాలు కురవకపోవడంతో పల్నాడు జిల్లాలోని పలు ప్రాంతాల్లో రైతులు వేసిన వరి, పత్తి ,మిర పంటలు నీరు లేక ఎండిపోయే దుస్థితికి చేరుకుంది. వేలాది ఎకరాల్లో వేసిన వరి చేలు పగుళ్ళు బారి రైతుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయి. ఫోటోలో కనిపిస్తున్నట్లుగా పచ్చగా కళకళలాడాల్సిన వరి మొక్కలు నేలలోని తేమ లేక వాడిపోతున్నాయి. పొలాలన్నీ పెద్ద పెద్ద పగుళ్ళు వచ్చి ఎడారిని తలపిస్తున్నాయి. బ్యాంకుల నుంచి అప్పులు తెచ్చి, విత్తనాలు, ఎరువులు, కూలీల కోసం లక్షలు పెట్టుబడి పెట్టిన రైతులు ఇప్పుడు తీవ్ర ఆందోళనలో ఉన్నారు."వాన దేవుడా కరుణించు"
"బ్యాంకు రుణం, విత్తనాలు, ఎరువుల కోసం లక్షలు ఖర్చు పెట్టాం. ఇప్పుడు నీరు లేక పంట చేతికి రాకపోతే మా పరిస్థితి ఏంటి? అప్పులు ఎలా తీర్చాలి?" అని ఒక రైతు కన్నీరు పెట్టుకున్నాడు. మరికొందరు రైతులు చేతులు జోడించి "వాన దేవుడా మమ్మల్ని కరుణించు" అంటూ ఆకాశం వైపు చూస్తూ ప్రార్థనలు చేస్తున్నారు.జిల్లాలోని చాలా గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటాయి. బోర్లు ఎండిపోయాయి. కాలువలకు కూడా నీరు రాకపోవడంతో రైతులకు వేరే ప్రత్యామ్నాయం లేకుండా పోయింది. ప్రతి రోజు ఆకాశం వైపు చూస్తూ మేఘాల కోసం ఎదురుచూస్తున్నారు. నాగార్జునసాగర్ నీటి కోసం ఎదురుచూపులుపల్నాడు రైతులకు ఆశ అల్లా నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నుంచి వచ్చే నీరే. కానీ సాగర్ లో నీటి మట్టం తగ్గడంతో ఇప్పటివరకు కాలువలకు నీటి విడుదల చేయలేదు."సాగర్ గేట్లు ఎత్తి నీరిస్తేనే మా పంటలు బతుకుతాయి. లేదంటే ఈ ఏడాది మొత్తం చేతులు కాల్చుకున్నట్టే" అని మరో రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.దిగుబడిపై తీవ్ర ప్రభావంవాతావరణ శాఖ మరో వారం రోజులు వర్షాలు ఉండవని చెప్పడంతో రైతుల ఆందోళన మరింత పెరిగింది. ఇప్పటికే 50% కంటే ఎక్కువ వరి మొక్కలు వాడిపోయాయి. వర్షం రాకపోతే ఈ ఏడాది పల్నాడులో వరి దిగుబడి 70% వరకు తగ్గిపోయే అవకాశం ఉందని వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు.

## హనుమకొండ జిల్లాలో ముసాయిదా ఓటర్ల జాబితా



హనుమకొండ ఆగష్టు 17:హనుమకొండ జిల్లాలోూ×= – 2026లో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితాను కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ సోమవారం విడుదల చేశారు.ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు.జిల్లాలో మొత్తం 4,07,317 మంది ఓటర్లు ఉన్నారు.ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు కొత్తగా ఓటర్ నమోదుకు ఫారం-6, సవరణలకు ఫారం -8, అభ్యంతరాలకు ఫారం-7 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. అక్టోబర్ 19న తుది జాబితా ప్రచురించనున్నారు.

## పరిశ్రమలతో విద్యార్థుల కనెక్ట్ చేసే యత్నం

మెదక్,ఆగస్ట్17 దేశంలోనే మొదటిసారిగా పరిశ్రమలను విద్యార్థులను జాబ్ పోర్టల్ కనెక్ట్ చేస్తుందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. సోమవారం జిల్లాలోని మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లిలోని పారిశ్రామిక ప్రాంతంలో జాబ్ పోర్టల్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో వెయ్యి పరిశ్రమలు ఉన్నాయని.. స్కిల్డ్ మ్యాన్ పవర్ అవసరం ఉందని అన్నారు. జిల్లా యంత్రాంగం, పరిశ్రమల యజమానులు కలిసి చేస్తున్న మంచి ప్రయత్నం ఇది అని చెప్పుకొచ్చారు. ఈ ప్రాంతంలో, దేశంలో నిరుద్యోగం పెద్ద సమస్యగా మారిందన్నారు. టామ్ కామ్ సంస్థ ద్వారా విదేశాల్లో ఇంకా చాలా రంగాల్లో కూడా మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు.

# రుతురాజ్ గైక్వాడ్ చెత్త కెప్టెన్..

## అతని కెప్టెన్సీలో సీఎస్కే ప్లే ఆఫ్స్ కూడా చేరదు



రుతురాజ్ పై సంజూ శాంసన్ తీవ్ర విమర్శలు!! చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ చెత్త కెప్టెన్ అని ఆ జట్టు స్టార్ బ్యాటర్ సంజూ శాంసన్ అన్నట్లు ఓ ఫేక్ న్యూస్ నెట్టింట వైరల్ అవుతుంది. రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలో సీఎస్కే ఫైనల్ కూడా చేరదని సంజూ అన్నట్లుగా ఉన్న ఈ పోస్ట్ నెట్టింట తీవ్ర చర్చనీయాంశమైంది. అయితే ఈ ఫేక్ పోస్ట్ అని భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా అన్నాడు. ఏ ఇంటర్వ్యూలో కూడా సంజూ ఈ వ్యాఖ్యలు చేయలేదని తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడుతూ స్పష్టం చేశాడు. సీఎస్కే తరపున ఏ బాధ్యతలైనా చేపట్టేందుకు సిద్దంగా ఉన్నానని సంజూ అన్నట్లుగా ఈ ఫేక్ పోస్ట్‌ను క్రియేట్ చేశారు. 'రుతురాజ్ విఫలమయ్యాడు.. సీఎస్కే సారథ్య బాధ్యతలు అందుకునేందుకు సిద్దంగా ఉన్నారా? 'అని ఇంటర్వ్యూయర్ ప్రశ్నించగా.. 'అవును. సీఎస్కే తరఫున ఏ బాధ్యతలైనా చేపట్టేందుకు రెడీగా ఉన్నా. కెప్టెన్‌గా నాకు అనుభవం ఉంది. రుతురాజ్ సారథ్యంలో సీఎస్కే సాధించిందేం లేదు.అతనో చెత్త కెప్టెన్. వరల్డ్ బెస్ట్ ఎలెవన్ ఇచ్చినా అతను ఏం చేయలేడు. కనీసం సీఎస్కేను ప్లే ఆఫ్స్ కూడా చేర్చలేడు. సీఎస్కే నాకు కెప్టెన్సీ బాధ్యతలు ఇస్తే.. స్వీకరిస్తా. రుతురాజ్ ఏం చేయలేడు. అందుకే సీఎస్కే సారథ్య బాధ్యతలు చేపట్టాలనుకుంటున్నా.'అని సంజూ శాంసన్ అన్నట్లుగా ఫేక్ పోస్ట్ క్రియేట్ చేశారు. ఈ పోస్ట్‌పై స్పందించిన ఆకాశ్ చోప్రా.. ఫేక్ అని తేల్చేసాడు. అందరూ నమ్మదగిన రీతిలో రాసుకొచ్చారని పేర్కొన్నాడు. ఇలాంటి ఇంటర్వ్యూ జరగలేదని స్పష్టం చేశాడు. 'సీఎస్కే తరఫున ఎలాంటి బాధ్యతలైనా చెప్పట్టేందుకు సిద్దంగా ఉన్నానని సంజూ చెప్పాడు. ఇది సరైనదే. నమ్మదగిన రీతిలోనేఉంది. ఇంటర్వ్యూయర్ రుతురాజ్ విఫలమయ్యాడు. సీఎస్కే సారథ్య బాధ్యతలు చెపడుతారా? అని అడిగాడు. సంజూ.. అందుకు సిద్దంగా ఉన్నానని, సీఎస్కే కోసం ఏమైనా చేస్తానని, రుతురాజ్ సారథ్యంలోనే సీఎస్కే సాధించిందేం లేదన్నాడు. రుతురాజ్ చెత్త కెప్టెన్. అతను జట్టును ప్లే ఆఫ్స్ కూడా చేర్చలేడని చెప్పాడు. జనాలు ఈ పోస్ట్ చదివితే నిజమేనని అంటారు. సీఎస్కే కెప్టెన్సీకి సంజూనే సరైనవాడని కూడా అంటారు. అతనికి ఒక్క అవకాశం ఇవ్వాలని కూడా సూచిస్తారు. అయితే కొందరు మాత్రం ఈ ఇంటర్వ్యూ లింక్ అడిగారు. అయితే ఈ ఇంటర్వ్యూ ఎక్కడా జరగలేదు. సంజూ శాంసన్ ఎక్కడా ఇలా చెప్పలేదు. ఇది ఫేక్ న్యూస్. అసలు ఈ తరహా ఇంటర్వ్యూనే జరగలేదు. సంజూ అనలేదు'అని ఆకాశ్ చోప్రా చెప్పుకొచ్చాడు. 2024 నుంచి సీఎస్కే ప్లే ఆఫ్స్ చేరలేదు.

# భారత్‌కు భారీ ఆధిక్యం!

- శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 284 పరుగులకు ఆలౌట్
- సోనాల్ దినుషా సెంచరీ.. రాణించిన నిరోషన్ డిక్‌వెల్లా
- నాలుగు వికెట్లతో అదరగొట్టిన బౌలర్ మానవ్ సుతార్
- భారీగా వర్షం రావడంతో ముగిసిన మూడో రోజు ఆట..




శ్రీలంకతో తొలి టెస్ట్‌లో భారత్‌కు భారీ ఆధిక్యం లభించింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 79.4 ఓవర్లలో 284 పరుగులకు కుప్పకూలింది. సోనాల్ దినుషా(100) సెంచరీతో చెలరేగగా.. నిరోషన్ డిక్‌వెల్లా(115 బంతుల్లో 7 ఫోర్లతో 80) హాఫ్ సెంచరీతో రాణించాడు. భారత బౌలర్లలో మానవ్ సుతార్(4/76) నాలుగు వికెట్లు తీయగా.. రవీంద్ర జడేజా(3/57) మూడు వికెట్లు పడగొట్టాడు. సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ తీసారు. అంతకుముందు 460/9 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను కొనసాగించిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 462 పరుగులకు కుప్పకూలింది. దేవదత్ పడిక్కల్(230 బంతుల్లో 15 ఫోర్లు, సిక్స్‌తో 167) సెంచరీతో రాణించగా.. కేఎల్ రాహుల్(175 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 82) శతకాన్ని చేజార్చుకున్నాడు. ధ్రువ్ జురెల్(68 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 51) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. శ్రీలంక బౌలర్లలో ప్రభాత్ జయసూర్య(4/109) నాలుగు వికెట్లు తీయగా.. కేశర నువాంత(3/175) మూడు వికెట్లు పడగొట్టాడు. అసితా ఫెర్నాండో(2/63) రెండు వికెట్లు తీసాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంకకు భారత బౌలర్లు షాకిచ్చారు. సిరాజ్, జడేజా, మానవ్ సుతార్ నిప్పులు చెరగడంతో శ్రీలంక 90 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది. దాంతో శ్రీలంక 99/5 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. తొలి సెషన్‌లో భారత్ పూర్తి ఆధిపత్యం చెలాయించింది. రెండో సెషన్‌లో సొనాల్ దినుషా, నిరోషణ్ డిక్‌వెల్లా శ్రీలంకను ఆదుకున్నారు. అద్వితీయమైన బ్యాటింగ్ ప్రదర్శనతో భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. ఈ క్రమంలో నిరోషన్ డిక్‌వెల్లా 67 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించగా.. దినుషా 92 బంతుల్లో అర్ధశతకాన్ని అందుకున్నాడు. దాంతో శ్రీలంక 215/5 స్కోర్ టీ బ్రేక్‌కు వెళ్లింది. దినుషా, డిక్‌వెల్ల అద్భుత బ్యాటింగ్‌తో రెండో సెషన్‌లో శ్రీలంకనే పైచేయి సాధించింది.ఆఖరి సెషన్‌లో భారత బౌలర్లు జూలు విధిల్చారు. 146 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో పాతుకుపోయిన ఈ జోడీని ప్రసిధ్ కృష్ణ విడదీసాడు. సెంచరీ దిశగా సాగిన నిరోషన్ డిక్‌వెల్లా(80)ను కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. ఈ వికెట్‌తో మ్యాచ్ భారత్‌వైపు మలుపు తిరిగింది. ఆ వెంటనే కేశర నువాంత(2)ను జడేజా ఔట్ చేయగా.. ప్రబాత్ జయసూర్య(10)ను మానవ్ సుతార్ వెనక్కిపంపాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా మరోవైపు సోనాల్ దినూషా.. 167 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ మరుసటి బంతికే అతన్ని జడేజా ఎల్బీగా పెవిలియన్ మార్చాడు.

# ఇంగ్లాండ్ చేతిలో భారత్?కు ఓటమి

**<u>హాకీ వరల్డ్?కప్?లో భారత్?కు తొలి ఓటమి</u>**
**<u>ఉత్కంఠభరితంగా కొనసాగిన మ్యాచ్</u>**
**<u>19న? పాకిస్థాన్?తో భారత్ మూడో మ్యాచ్</u>**



2026 హాకీ వరల్డ్?కప్?లో భారత్ పురుషుల జట్టుకు ఎదురుదెబ్బ తగిలింది. పూల్ డీలో భాగంగా సోమవారం ఇంగ్లాండ్?తో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్?లో భారత్ 4-2 తేడాతో ఓడిపోయింది. దీంతో రెండో రౌండ్‌కు భారత్? అర్హత సాధించాలంటే తదుపరి పాకిస్థాన్‌పై మ్యాచ్?లో తప్పక నెగ్గాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకవేళ వేల్స్?పై ఇంగ్లాండ్ గెలిస్తే, పాక్?తో మ్యాచ్?ను డ్రా చేసుకున్నా సరిపోతుంది. పూల్ స్టేజ్?లో భాగంగా ఆమ్‌స్టల్‌వీన్‌లోని వాగ్నర్ హాకీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ ? ఉత్కంఠభరితంగా సాగింది. తొలి క్వార్టర్‌లో ఇంగ్లాండ్ జట్టు ప్రారంభంలోనే ఒక గోల్ చేసి 1-0 ఆధిక్యాన్ని సాధించింది. అయితే, రెండో క్వార్టర్‌లో భారత్ అద్భుతంగా పుంజుకుంది. ఏకంగా రెండు గోల్స్ సాధించింది. హర్మన్‌ప్రీత్ సింగ్ పెనాల్టీ కార్నర్ ద్వారా ఒక గోల్ చేయగా, అదే క్వార్టర్‌లో దిల్ప్రీత్ సింగ్ మరో గోల్ చేసి భారత్‌కు 2-1 ఆధిక్యాన్ని అందించారు. అయితే మూడో క్వార్టర్‌లో ప్రత్యర్థి ఇంగ్లాండ్ జట్టు బలంగా పుంజుకుంది. ఆ జట్టు కొంతసేపటికే భారత్? స్కోరును సమం చేసింది. అంతేకాకుండా అదే దూకుడును ప్రదర్శించడంతో 3-2తో లీడ్?లోకి దూసుకెళ్లింది. నాలుగో క్వార్టర్‌లో భారత్‌కు కోలుకునే అవకాశం ఉన్నప్పటికీ, ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయింది. అదే ఊపులో ఉన్న ఇంగ్లాండ్ ఇంకో గోల్ చేసి తమ ఆధిక్యాన్ని 4- 2కు పెంచుకుంది. ఇంగ్లాండ్ తరఫున స్టువర్ట్ రష్‌మెర్, హెన్రీ క్రాఫ్ట్, నికోలస్ బందూరక్ చివరి మూడు గోల్స్ సాధించారు. చివరి నిమిషాల్లో భారత్ పోరాట పటిమను ప్రదర్శించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దీంతో మ్యాచ్ 4-2తో ముగిసింది. ఇక ఈ టోర్నీలో భారత్ తమ మూడో మ్యాచ్? పాకిస్థాన్?తో ఆడాల్సి ఉంది. ఈ మ్యాచ్ ఆగస్టు 19న ఉండనుంది. కాగా, ఈ మ్యాచ్ ఆరంభమైన తీరు చూస్తే భారత్ సరికొత్త చరిత్ర సృష్టించేలాగే కనిపించింది. ఎందుకంటే 1994 నుంచి ప్రపంచ కప్‌లో ఇంగ్లాండ్‌ను భారత్ ఓడించలేదు.

## చరిత్ర సృష్టించిన రవీంద్ర జడేజా..



టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా చరిత్ర సృష్టించాడు.టెస్ట్ క్రికెట్‌లో 350 వికెట్ల మైలురాయి అందుకున్నాడు. తద్వారా టెస్ట్‌ల్లో 350 వికెట్లతో పాటు 4000కిపైగా పరుగులు చేసిన రెండో భారత ఆల్‌రౌండర్‌గా నిలిచాడు. శ్రీలంకతో గాలే వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో రవీంద్ర జడేజా ఈ ఫీట్ సాధించాడు. శ్రీలంక కెప్టెన్ ధనంజయ డిసిల్వా,కేశర నువంతలను ఔట్ చేయడం ద్వారా ఈ ఘనతను అందుకున్నాడు. ఓవరాల్‌గా టెస్ట్‌ల్లో 350 వికెట్లు తీసిన ఐదో బౌలర్‌గా జడేజా నిలిచాడు. అతనికి ముందు అనిల్ కుంబ్లే(619), రవిచంద్రన్ అశ్విన్(537), కపిల్ దేవ్(434), హర్భజన్ సింగ్(417) మాత్రమే 350 వికెట్ల మైలురాయి అందుకున్నాడు. టెస్ట్ క్రికెట్‌లో ఇప్పటి వరకు జడేజా 4,095 పరుగులు చేశాడు. 350 వికెట్లతో పాటు 4000 ప్లస్ రన్స్ చేసిన నాలుగో ఆల్‌రౌండర్‌గా జడేజా నిలిచాడు. కపిల్ దేవ్, ఇయాన్ బోథమ్(ఇంగ్లండ్), డేనియల్ వెటోరి(న్యూజిలాండ్) మాత్రమే జడేజా కంటే ముందు ఈ ఫీట్ సాధించాడు. అంతేకాకుండా టెస్ట్‌ల్లో అత్యధిక వికెట్లు తీసిన లెఫ్టార్మ్ స్పిన్నర్లలో జడేజా మూడో స్థానంలో నిలిచాడు. రంగన హెరత్(శ్రీలంక) 433 వికెట్లతో అగ్రస్థానంలో ఉండగా.. డేనియల్ వెటోరి(న్యూజిలాండ్) 362 వికెట్లు, రవీంద్ర జడేజా(భారత్) 350 వికెట్లు, డెరెక్ అండర్ వుడ్(ఇంగ్లండ్) 297 వికెట్లు, తైజుల్ ఇస్లామ్(బంగ్లాదేశ్) 271 వికెట్లు ఈ జాబితాలో ఉన్నారు. టెస్ట్‌ల్లో కనీసం 125 వికెట్లు తీసిన లెఫ్టార్మ్ స్పిన్నర్లలో సౌతాఫ్రికాకు చెందిన కేశవ్ మహారాజ్(56.4) తర్వాత జడేజా(58.1) రెండో అత్యుత్తమ స్ట్రైక్‌రేట్‌ను కలిగి ఉండటం మరో విశేషం. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 462 పరుగులకు ఆలౌటైంది. దేవదత్ పడిక్కల్(230 బంతుల్లో 15 ఫోర్లు, సిక్స్‌తో 167) సెంచరీతో రాణించగా.. కేఎల్ రాహుల్(175 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 82) శతకాన్ని చేజార్చుకున్నాడు. ధ్రువ్ జురెల్(68 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 51) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. శ్రీలంక బౌలర్లలో ప్రభాత్ జయసూర్య(4/109) నాలుగు వికెట్లు తీయగా.. కేశర నువాంత(3/175) మూడు వికెట్లు పడగొట్టాడు. అసితా ఫెర్నాండో(2/63) రెండు వికెట్లు తీసాడు.అనంతరం శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 79.4 ఓవర్లలో 284 పరుగులకు ఆలౌటైంది. సోనాల్ దినుషా(100) సెంచరీతో చెలరేగగా.. నిరోషన్ డిక్‌వెల్లా(115 బంతుల్లో 7 ఫోర్లతో 80) హాఫ్ సెంచరీతో రాణించాడు.

## సంపాదకీయం

### సోలార్ పవర్‌లో స్వయం

# సమృద్ధి సాధించాలి !

దేశం అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి సాధించాలని, విదేశాలపై ఆధారపడడం మానుకోవాలని ప్రధాని మోడీ ఎర్రకోట్ నుంచి ఇచ్చిన సందేశం ఆలోచింపచేసేదిగా ఉంది. అయితే దేశాన్ని స్వయం సమృద్ధిగా నిలపాల్సిన బాధ్యత పాలకులదే. ముఖ్యంగా ఇంధన, ఆహార రంగాల్లో మనం మరింత బలం కావాల్సి ఉంది. 140 కోట్ల జనాభా కలిగిన భారత్ తన ఇంధన అసవరాల కోసం విదేశాలపై ఎక్కువగా ఆధారపడు తోంది. 88.5 శాతం ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటోంది. సహజవాయువు, పెట్రోలియం ఇలా అన్నింటికి గల్ఫ్, రష్యా, అమెరికా వంటి దేశాలే దిక్కు. అంతర్జాతీయ పరిణామాలకు భారత ఇంధన భద్రత ఒడిదొడు కులకు లోనవుతోంది. ఇటీవల హార్మూజ్ జలసంధి, ఇరాన్ అమెరికా యుద్ధం వల్ల భారత్ లో ఎల్పీజీ కొరత ఏర్పడింది. ఎక్కువ దిగుమతుల వల్ల విదేశీ మారక నిల్వలు తగ్గిపోతున్నాయి. ఒక్క యుద్ధం వస్తే ఎంతగా ఒడిదుడుకులకు లోనవుతాం. అందువల్ల సహజ వనరులను అభివృద్ధి చేసుకుంటూ పోవాలి. విదేశాల నుంచి అదేపనిగా అవసరం ఉన్నా లేకున్నా దిగుమతలును చేసుకోవడం వల్ల దేశీయంగా ధరలు పరుగులు పెడుతున్నాయి. ఈ దుస్థితి నుంచి మనం బయటపడాలి. ముఖ్యంగా ఉప్పులు, పప్పులు, నూనెలపై ఆంక్షలు విధించుకోవాలి. దేశీయంగా ఆహార ఉత్పత్తులను పెంచుకోవాలి. సేంద్రియ వ్యవసాయం తప్పనిసరి చేయాలి. ఇకపోతే గ్యాస్, పెట్ర తదితర ఉత్పత్తులపైనా ఆన్వేషణ సాగాలి. మన సముద్ర భాగాల్లోనే గ్యాస్ లేదా పెట్రోలియం నిల్వలు వెలుగులోకి వస్తే భారతదేశానికి ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ప్రధాని మోడీ కూడా సముద్ర మథనం గురించి చెప్పారు. ఆగస్టు 15 స్వాతంత్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగిస్తూ.. సముద్ర మంథన్ ప్రాజెక్టు గురించి ప్రస్తావించారు. భారత జలాల్లో సముద్ర అడుగు భాగాల్లో ఇంధన వనరుల కోసం అన్వేషన కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యల్ని వెల్లడించారు. భారత్ తన ఇంధన అవసరాల్లో మెజారిటీ దిగుమతులపై ఆధారపడు తోంది. అయితే, గతంలో భారత్‌లో ఆఫ్‌షోర్ అన్వేషణకు సంబంధించిన ప్రాంతాల్లో దాదాపు 99 శాతం ప్రాంతాన్ని గతంలో 'నో-గో' జోన్‌లుగా ప్రకటించినట్లు, ఇప్పుడు వాటిలో చాలా ప్రాంతాలను అన్వేషణ కోసం తెరిచినట్లు ఆయన వెల్లడించారు. దీనివల్ల గ్యాస్, పెట్రోలియం వంటి ఇంధనాన్ని గుర్తించే పక్రియ మరింత వేగవంతం కానుంది. భారత్ ఇంధన నిల్వల్ని అన్వేషించేందుకు 'సముద్ర మంథన్' అనే నేషనల్ ఆఫ్‌షోర్ ఎక్స్‌ప÷-లోరేషన్ స్కీమ్ ప్రకటించింది. భారతదేశ సముద్ర తీర ప్రాంతాల్లోని బేసిన్లలో చమురు, సహజ వాయువు నిల్వలను గుర్తించి భవిష్యత్తులో ఉత్పత్తి పెంచడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. 2026 జూలై 31న కేంద్ర మంత్రివర్గం ఈ పథకానికి 2030-31 ఆర్థిక సంవత్సరం వరకు రూ.84,084 కోట్ల వ్యయం చేయాలని నిర్ణయించింది. ఈ ప్రాజెక్టులో సముద్ర అడుగుభాగంలోని భౌగోళిక నిర్మాణాలను గుర్తించేందుకు సిస్మిక్ సర్వేలు, డీప్ సీ, అల్ట్రా డీప్ వాటర్ డ్రిల్లింగ్,సైంటిఫిక్ డ్రిల్లింగ్, సాధారణ ఆఫ్‌షోర్ మౌలిక వసతులు, చమురు-గ్యాస్ తయారీ వంటివి ఉంటాయి. ఈ పథకం ద్వారా 600 మిలియన్ మెట్రిక్ టన్నులకు పైగా ఆయిల్ ఈక్వివలెంట్ హైడ్రోకార్బన్ నిల్వలు దేశానికి సమకూర్చవచ్చని, దేశీయ ఉత్పత్తి పెరుగుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హైడ్రోకార్బన్స్ ప్రకారం భారత్‌కు తొమ్మిది ఆఫ్‌షోర్ బేసిన్లు ఉన్నాయి. ఇవి మొత్తం సుమారు 17.3 లక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్నాయి. ప్రభుత్వం చెబుతున్న లెక్కల ప్రకారం నో-గో ఏరియా ప్రాంతాలను 13.67 లక్షల చదరపు కిలోమీటర్ల నుంచి 24,832 చదరపు కిలోమీటర్లకు తగ్గించారు. దీని ద్వారా భారత్‌కు చెందిన 23.6 లక్షల చదరపు కిలోమీటర్ల ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్(ఇఇజి)లో సుమారు 99 శాతం ప్రాంతం అన్వేషణకు అందుబాటులోకి

వచ్చింది. ఈ ఏరియాల్లో అన్వేషణ పెరుగుతుంది. అన్వేషణ పెరిగినంత మాత్రాన ఖచ్చితంగా గ్యాస్, పెట్రోలియం ఉంటుదని హామీ ఇవ్వదు. డీప్-సీ ఎక్స్‌ప్లోరేషన్ చాలా ఖరీదైనది, సాంకేతికంగా క్లిష్టమైనది, ఫలితాలు అనిశ్చితంగా ఉండే పక్రియ. అందుకే మెరుగైన భౌగోళిక డేటా, మరిన్ని డ్రిల్లింగ్ కార్యకలాపాలు, కొత్త మౌలిక వసతుల ద్వారా అన్వేషణ నుంచి ఉత్పత్తి దశకు చేరే అవకాశాలను 'సముద్ర మథన్' పెంచే ప్రయత్నం చేస్తోంది. ఈ ప్రాజెక్టు విజయవంతమైతే భారత ఇంధన అవసరాల కోసం ఇతర దేశాలపై ఆధారపడటం తగ్గుతుంది. అదే సమయంలో బయో ఇంధనాలపైనా ప్రయత్నాలు సాగాలి. పరిశోధనలు చేపట్టాల్సి ఉంది. సోలార్ పవర్ పరిశోధనలు విస్తృతం కావాలి. దీనిలో విజయం సాధిస్తే ఇంధన కొరతను అధిగమించవచ్చు. ఈ దిశగా పరిశోధనలు పెరగాలి. సోలార్ పవర్‌ను చౌకగా ఉత్పత్తి చేసుకునే దశకు చేరుకోవాలి. అప్పుడే మనకు భవిష్యత్ సులువు కాగలదు. అతిగా విదేవాలపై ఆధారపడాల్సిన ఆగత్యం పోతుంది. దీంతో ఇంధన అవసరాలతో పాటు, విద్యుత్ సంక్షోభం కూడా తొలగనుంది.

# అప్పుడు అర్బన్ నక్సల్స్....ఇప్పుడేమో దిమాగీ నక్సల్స్

- ప్రధాని ఎర్రకోట్ ప్రసంగంలో ప్రస్తావనపై విమర్శలు
-మండిపడుతున్న వివిధ రాజకీయ పార్టీల నేతలు





న్యూఢిల్లీ,ఆగస్ట్17 ప్రధాని నరేంద్రమోడీ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో ఎర్రకోట పై నుంచి దిమాగీ నక్సల్స్ అనే వ్యాఖ్యలు చేయడం ప్రతిపక్షాల్లో ఆగ్రహానికి కారణమవుతోంది. ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగంలో ఉపయోగించిన దిమాగీ నక్సల్ పదంపై రాజకీయ వివాదం కొనసాగుతోంది. ప్రధాని మోడీ ఈ వ్యాఖ్యపై కాంగ్రెస్, సీపీఐ, సమాజ్‌వాదీ తదితర ప్రతిపక్షాలు మండిపడ్డాయి. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ మాట్లాడుతూ.. మోదీ గతంలో తన రాజకీయ ప్రత్యర్థులను అర్బన్ నక్సల్స్ అని పిలిచారని, ఇప్పుడు దిమాగీ నక్సల్స్ అంటున్నారని విమర్శించారు. ఇది ప్రధాని నిరాశకు సంకేతమని అన్నారు. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు దిమాగీ నక్సల్స్ అంటే ఎవరో చెబుతూ సోషల్ మీడియా పోస్ట్ పెట్టారు. దీనికి కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం వ్యంగ్యంగా స్పందిస్తూ.. తాను 'దిమాగీ నక్సల్స్‌గా ఉండటానికి గర్విస్తున్నారని అన్నారు. రిజిజు ప్రకారం, దిమాగీ నక్సల్స్ అంటే.. మావోయిస్టులకు మద్దతు ఇస్తూ భారత రాజ్యాంగాన్ని తిరస్కరించే వారు, వేర్పాటువాదులకు మద్దతు ఇచ్చేవారు, ఆర్టికల్ 370కు మద్దతు ఇచ్చేవారు, దేశ ఈశాన్య ప్రాంతాన్ని భారతదేశం నుంచి వేరు చేయడానికి చికెన్ నెక్‌ను తెంచాలని కోరుకునేవారు అని అన్నారు. ఇప్పుడు దిమాగీ నక్సల్స్ అనే పదంపై సీపీఎం, కాక్రోచ్ జనతా పార్టీ సహా పలువురు కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఎర్రకోటపై నుంచి జాతిని ఉద్దేశిస్తూ ప్రసంగించిన ప్రధాని నరేంద్రమోడీ.. అడవుల్లో ఆయుధాలు పట్టుకుని పోరాడిన నక్సలైట్లను దాదాపుగా అంతం చేశామని చెప్పారు. అయితే మావోయిస్టు భావజాలంతో ఉన్న దిమాగీ నక్సల్స్ఇంకా అవకాశాల కోసం చూస్తున్నారని, హింస, అశాంతికి దారి తీసే ప్రయత్నాలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. దేశాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాలను అడ్డుకోవాలంటే అలాంటి వారిని గుర్తించి ఏకాకులు చేయాలని మోడీ అన్నారు. ఈ పదాన్ని ఉపయోగించడంపై సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ స్పందించారు. ఈ పదాన్ని ప్రభుత్వాన్ని విమర్శించే వారిని, జంతర్ మంతర్ వద్ద నిరసనలు చేపట్టే వారిని ఉద్దేశించి చేశారని ఆయన అన్నారు. గతంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లను విమర్శించే వారిని 'అర్బన్ నక్సల్స్'గా ముద్ర వేశారని, ఇప్పుడు ఇదే తరహాలో 'దిమాగీ నక్సల్స్' అనే కొత్త పదాన్ని తీసుకువచ్చారని బేబీ అన్నారు. మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా నక్సలిజాన్ని అంతం చేశామని చెబుతున్న విధానంపై బేబీ ప్రశ్నలు లేవనెత్తారు. యువకులు, యువతను పట్టుకుని న్యాయపక్రియ ముందు నిలబెట్టే బదులుగా ఎన్‌కౌంటర్లు చేస్తున్నారని ఆరోపించారు. ఇది ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఉగ్రవాదమని అభివర్ణించారు. వామపక్షాలు నక్సలిజాన్ని ఎప్పుడూ సమర్థించలేదని బేబీ స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే, దిమాగీ నక్సల్స్ ఇప్పుడు రాజకీయ రచ్చకు దారి తీసింది.

# బెంగాల్ తారాపీఠ్ హోటల్‌లో మంటలు

- మంటు క్షణాల్లో వ్యాపించడంతో ఏడుగురు మృతి
- నిద్రలో ఉండగా తెల్లవారు జామున ప్రమాం



కోల్‌కతా,ఆగస్ట్17 పశ్చిమ బెంగాల్ లోని బీర్‌భూమ్ జిల్లా తారాపీఠ్‌లో ఒక హోటల్‌లో మంటలు చెలరేగడంతో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. సోమవారం తెల్లవారుజామున గ్రౌండ్‌ఫ్లోర్ లోని హోటల్ రిసెప్షన్‌లో ఈ మంటలు మొదలయ్యాయి. క్షణాల్లోనే భవనమంతా వ్యాపించాయి. అప్పుడు అతిథులంతా నిద్రలో ఉన్నారు. ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. ఓ నాలుగు అంతస్తుల హోటల్ భవనంలో ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగి ఏడుగురు సజీవ దహనం కాగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈరోజు తెల్లవారుజామున సుమారు 4 గంటల ప్రాంతంలో హోటల్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఏసీ యూనిట్లలో సాంకేతిక లోపం కారణంగా మంటలు వ్యాపించాయి. భారీగా మంటలు చెలరేగడంతో గ్రౌండ్ ఎ÷-లోర్ మొత్తం క్షణాల్లోనే పొగ అలుముకుంది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న సహాయక బృందాలు.. స్థానికులతో కలిసి రక్షణ చర్యలు చేపట్టారు.౼÷ర్ ఇంజిన్లతో మంటలను అదుపు చేసి మృతులను, గాయపడిన వారిని రాంపూర్‌హాట్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా, బాధితులంతా ప్రసిద్ధ కాళీ ఆలయాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులుగా తెలుస్తోంది. అగ్నిప్రమాద ఘటనపై కోల్‌కతాకు చెందిన ఓ బాధిత మహిళ అతిథి స్పందించారు. హోటల్ మొత్తం పొగతో నిండిపోయిందని, దాని వల్ల చాలా మంది తప్పించుకోలేక పోయారని తెలిపారు. అలాగే, పలువురు శ్వాస తీసుకోవడంలోనూ ఇబ్బంది పడ్డారని వెల్లడించారు. బయటకు వచ్చేందుకు దారీ కనిపించలేదని ఆవేదన వ్యక్తం




చేశారు. మరోవైపు, ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హోటల్‌లో కనీస అగ్నిమాపక భద్రతా చర్యలు లేవని ప్రాథమిక దర్యాప్తులో తేల్చారు. ౼÷ర్ అలారం కూడా పనిచేయలేదని పేర్కొన్నారు. బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# బీహార్ అశోక్‌ధామ్ ఆలయంలో తొక్కిసలాట





## ఏడుగురు భక్తుల దుర్మరణం

పాట్నా,ఆగస్ట్17 బిహార్‌లో విషాదం చోటుచేసుకుంది. లఖిసరాయ్ జిల్లాలోని అశోక్‌ధామ్ ఆలయంలో సోమవారం తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. శ్రావణమాసం సోమవారం కావడంతో ఈ శివాలయానికి భారీగా భక్తులు తరలివచ్చారు. అయితే వారి మధ్యలో ఒక ఎలక్ట్రిక్ వైర్ తెగిపడిపోవడంతో ఒక్కసారిగా భయపడిపోయారు. షాక్ కొడుతుందనే ఆందోళనతో అక్కడినుంచి బయటకు పరిగెత్తే క్రమంలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో గాయపడినవారిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదంపై ముఖ్యమంత్రి సమ్రాట్ చౌధరీ దిగ్భాం÷-రతి వ్యక్తంచేశారు. క్షతగాత్రులకు సత్వర చికిత్స అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలు రూ.4 లక్షల పరిహారం ప్రకటించారు.భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి వచ్చారు. దానికి తగ్గట్టే మేం ఏర్పాట్లు చేశాం. భయాందోళన కారణంగా వారు పరిగెత్తడంతో బారికేడ్లు పడిపోయాయి. దాంతో ఒకరిపై ఒకరు పడిపోయారు. ఈ ఘటనకు ఎలక్టిక్ర్ వైర్ కారణంగా తెలుస్తోంది. ధ్రువీకరించుకున్న తర్వాతే పూర్తి వివరాలు వెల్లడిస్తామని లఖిసరాయ్ డిస్టిక్ట్ర మేజిస్ట్రేట్ శైలేంద్ర కుమార్ వెల్లడించారు.

## అమెరికా గగనతలంలో

# తప్పిన ముప్పు

**ఢీకొనేంతగా దగ్గరకు వెళ్లిన రెండు విమానాలు**
**ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ చాకచక్యంతో**
**ప్రయాణికులు సేఫ్**

న్యూయార్క్,ఆగస్ట్17 ఆకాశంలో అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన రెండు విమానాలకు పెను ప్రమాదం తప్పింది. రెండింటికి ఒకటే నంబర్ ఉండటంతో అవి ఒకే మార్గంలోకి వచ్చి దాదాపు ఢీకొన్నంత పని అయ్యింది. అయితే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ చాకచక్యంగా వ్యవహరించడంతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. అమెరికాలోని ఆరిజోనా రాష్ట్రం ఫీనిక్స్ ప్రాంతంలో అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన రెండు విమానాలు గాల్లో ఎదురెదురుగా వచ్చాయి. ఫీనిక్స్ స్కైహార్బర్ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద అర్ధరాత్రి సమయంలో ఈ ఘటన జరిగింది. అందులో ఒక బోయింగ్ విమానం షికాగో నుంచి వస్తుండగా.. మరో విమానం అప్పుడే ఫీనిక్స్ నుంచి బయల్దేరింది. రెండింటికి ఒకటే ౼÷÷-లట్ నంబర్ ఉండటం (అమెరికన్ 2482), ప్రతికూల వాతావరణంవల్ల షికాగో విమానం ఆలస్యం కావడం రెండు విమానాలు ఒకే లైన్‌లోకి రావడానికి కారణమయ్యాయి.



## పెరిగిన బంగారం ధరలు.. ఈ రోజు మీ నగరంలో పసిడి ధరలు ఎలా ఉన్నాయంటే..

అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ కారణాల నేపథ్యంలో సోమవారం బంగారం ధరలు పెరుగుదల నమోదు చేశాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, సోమవారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,55,660గా ఉంది (+శీశ్రీస ఖఅస వాఅశ్రీజవతీ ఞ్వం). నిన్నటితో పోల్చుకుంటే రూ.530 మేర పెరిగింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,42,700గా ఉంది. నిన్నటితో పోల్చుకుంటే రూ.500 మేర పెరిగింది (

## మీ ఎల్పీజీ సిలిండర్‌లో గ్యాస్ తక్కువగా ఉందా? ఇలా చెక్ చేయండి..!




మీరు వినియోగించే ఎల్పీజీ గ్యాస్ సిలిండర్‌లో గ్యాస్.. ఉండాల్సినంతే ఉందా? లేక తక్కువ గ్యాస్ వస్తోందా? అసలు ఈ గ్యాస్ బరువు తూకం ఎలా వేయాలి.. వినియోగదారులు మోసపోకుండా ఉండాలంటే ఏం చేయాలి.. పూర్తి వివరాల కోసం ఈ కథనం చదవండి..

మీ ఎల్పీజీ సిలిండర్‌లో గ్యాస్ తక్కువగా ఉందా? ఇలా చెక్ చేయండి..!

వంట గ్యాస్‌లో కమర్షియల్(వాణిజ్య) గ్యాస్, గృహ వినియోగ గ్యాస్ ఉంటుంది. హోటళు ,, ఇతర వ్యాపార అవసరాల కోసం వాణిజ్య గ్యాస్‌ను వినియోగిస్తారు. దీని బరువు 19 కేజీలు ఉంటుంది. పెద్ద పెద్ద కంపెనీలలో వినియోగించే గ్యాస్ ఇంకాస్త ఎక్కువ బరువే ఉంటుంది. ఇక ఇళ్లలో వినియోగించే గ్యాస్ బరువు 14.2 కిలోలు ఉంటుంది. ఇదే విషయాన్ని పేర్కొంటూ గ్యాస్ సిలిండర్లపై ప్రింట్/పెయింట్‌తో రాస్తారు. మరి మీరు వినియోగించే గ్యాస్ బరువు దానిపై పేర్కొన్నంతే ఉంటుందా? బరువు ఏమైనా తక్కువగా ఉంటుందా? తాజాగా గ్యాస్ బరువుకు సంబంధించి సోషల్ మీడియాలో ఓ చర్చ నడుస్తోంది. ఓ వ్యక్తి తాను బుక్ చేసుకున్న గ్యాస్ సిలిండర్‌లో తక్కువ గ్యాస్ ఉందని ఆరోపిస్తూ వీడియో చేశారు. ఆ వీడియో కాస్తా సోషల్ మీడియాలో వైరల్ అవడంతో.. గ్యాస్ బరువు అంశం చర్చనీయాంశంగా మారింది.

మీరు కూడా గ్యాస్ సిలిండర్ తీసుకుంటున్నారా? మీ గ్యాస్ సిలిండర్ బరువు తక్కువగా ఉందన్న అనుమానం వస్తోందా? అయితే, గ్యాస్ సిలిండర్ కొనుగోలు చేసే ముందు.. కొన్ని విషయాలను తప్పకుండా చెక్ చేయండి. తద్వారా గ్యాస్ సిలిండర్‌లో ఎంత గ్యాస్ ఉందో ఈజీగా తెలుసుకోవచ్చు.

ఒక ఎల్పీజీ సిలిండర్‌లో ఎంత గ్యాస్ ఉంటుంది?

సాధారణంగా గృహాలలో వినియోగించే ఎల్‌పీజీ సిలిండర్‌లో 14.2 కిలోల గ్యాస్ ఉంటుంది. ఇది గ్యాస్ బరువు. ఖాళీ సిలిండర్ బరువు వేరే ఉంటుంది. ఖాళీ సిలిండర్ బరువును టేర్ వెయిట్ అంటారు. ఖాళీ సిలిండర్ బరువు 15 నుంచి 15.6 కిలోల వరకు ఉంటుంది. ఇదే విషయం సిలిండర్‌పైనా రాసి ఉంటుంది. అంటే.. 14.2 కిలోల గ్యాస్ బరువు, 15.6 కిలోల సిలిండర్ బరువు మొత్తం కలిపి 29.8 కిలోల బరువు ఉండాలి. ఫుల్ సిలిండర్ తీసుకున్నప్పుడు, గ్యాస్ ఖాళీ అయిన తరువాత సిలిండర్ బరువును బేరీజు వేసుకుంటే మీకు ఎంత గ్యాస్ వస్తుందనేది క్లారిటీ వస్తుంది.ఎల్పీజీ సిలిండర్ బరువు తక్కువగా ఉందని అనుమానం వస్తే.. వెంటనే గ్యాస్ డెలివరీ బాయ్‌ను అడిగి ఆ గ్యాస్ సిలిండర్‌ను తూకం వేయవచ్చు. సరైన బరువును ధృవీకరించుకోవచ్చు. ఒకవేళ గ్యాస్ డెలివరీ చేసే వ్యక్తి సిలిండర్ బరువును తనిఖీ చేయడానికి నిరాకరిస్తే లేదా డెలివరీ సమయంలో గ్యాస్ సిలిండర్ బరువు తక్కువగా ఉంటే.. మీరు గ్యాస్ ఏజెన్సీకి ఫిర్యాదు చేయవచ్చు.

ఎల్పీజీ సిలిండర్ సీల్‌ను కూడా చెక్ చేయాలి..సిలిండర్ కొనుగోలు చేసేటప్పుడు దాని బరువుతో పాటు.. సీల్‌ను కూడా తప్పకుండా చెక్ చేయండి. సిలిండర్ సీల్ పగిలి ఉండకూడదు. ఒకవేళ సీల్ పగిలిపోయినా, ఏ విధంగానైనా తారుమారు చేసినట్లు అనిపించినా.. సిలిండర్‌ను స్వీకరించే ముందు డెలివరీ ఏజెన్సీతో మాట్లాడి వారికి తెలియజేయాలి.

ఇక నుంచి ఎస్పీజీ సిలిండర్ బుక్ చేసుకున్నప్పుడు దానిని నేరుగా ఇంట్లోకి తీసుకురాకుండా.. సిలిండర్ బరువును చెక్ చేయండి. అలాగే సీల్‌ను కూడా చెక్ చేయండి. ఇలా చేయడం వల్ల చిన్న చిన్న మోసాల బారిన పడకుండా ఉంటారు




## 7 కంపెనీలు..

### రూ.6,400 కోట్ల సమీకరణ

న్యూఢిల్లీ: ఈ వారంలో ప్రైమరీ మార్కెట్ తొలి పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ)లతో బిజీబిజీగా మారనుంది. ఏడు కంపెనీలు తమ ఐపీఓల ద్వారా రూ.6,400 కోట్లకు పైగా నిధులను సమీకరించడానికి ఇన్వెస్టర్ల ముందుకు వచ్చేందుకు సిద్ధమయ్యాయి. హారిజన్ ఇండస్ట్రియల్ పార్క్స్ ఈ నెల 17న ఐపీఓకురానుంది. దీని ద్వారా కంపెనీ రూ.2,600 కోట్లు సమీకరించనుంది. ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.57-60గా నిర్ణయించింది. ఇదే రోజున జువెలరీ రిటైలర్ లలితా జువెలరీ మార్ట్ రూ.1,700 కోట్ల ఇష్యూతో రానుంది. ఒక్కో షేరు ప్రైస్ బ్యాండ్‌ను రూ.190-201గా నిర్ణయించింది. రూ.1,700 కోట్ల ఇష్యూలో తాజా ఇష్యూ రూ.1,200 కోట్ల వరకు ఉండగా.. ఓఎ?ఫఎస్ రూ.500 కోట్ల వరకు ఉంది. ఈ నెల 18న శంకేశ్ జువెలర్స్ (రూ.367 కోట్లు)తోపాటు ఫిల్మ్, టెలివిజన్ ప్రొడ్యూసర్ సన్‌షైన్ పిక్చర్స్ (రూ.282 కోట్లు) తమ ఐపీఓలతో వస్తున్నాయి. గజా ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్‌మెంట్ ఈ నెల 19న తన రూ.550 కోట్ల ఐపీఓను ప్రారంభించనుంది. 20న టెంప్‌సెన్స్ ఇన్‌స్ట్రుమెంట్స్ (ఇండియా) తన ఇష్యూతో రానుంది. ఇంటిగ్రేటెడ్ గోల్డ్ అండ్ సిల్వర్ ప్లాట్‌ఫామ్ అగ్మోంట్ ఎంటర్‌ప్రైజెస్ ఆగస్టు 21న రూ.825 కోట్ల ఐపీఓను ప్రారంభించనుంది. ఇష్యూలతో కలిపి ఈ ఏడాదిలో ఐపీఓలతో వచ్చిన కంపెనీల సంఖ్య 55కు పెరగనుంది.

## కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వాళ్లు బీట్‌రూట్ తినవచ్చా..?



మధుమేహం అధిక రక్తపోటు , మారిన జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్ల కారణంగా కిడ్నీ సంబంధిత వ్యాధులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా బీట్‌రూట్ కిడ్నీ రోగుల కు మంచిదా..? లేక హానికరమా..? అనే సందేహానికి నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం..నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డయాబెటిస్ అండ్ డైజెస్టివ్ అండ్ కిడ్నీ డిసీజెస్ (చీ×ణణఖ) ప్రకారం.. కాల్షియం ఆక్సలేట్ ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకుంటే కిడ్నీలో రాళ్లు వచ్చే ప్రమాదం ఉంటుంది. అలాంటి వారు ఆక్సలేట్ ఎక్కువగా ఉండే ఆహారాలను పరిమితంగా తీసుకోవాలి. బీట్‌రూట్ కూడా అలాంటి ఆహారాల్లో ఒకటి. అయితే కిడ్నీ బాధితులు బీట్‌రూట్‌ను పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు. కాల్షియం ఆక్సలేట్ రాళ్ల సమస్య లేకపోతే.. వైద్యులు లేదా డైటీషియన్ సలహా మేరకు పరిమిత మోతాదులో బీట్‌రూట్ తీసుకోవచ్చు.

అంటే, బీట్‌రూట్ తినాలా.. వద్దా..?

అనేది మీకు ఉన్న కిడ్నీ సమస్య రకాన్ని బట్టి నిర్ణయించాలి. వైద్యుల సలహా లేకుండా ఆహారంలో పెద్ద మార్పులు చేయకపోవడం మంచిది. కాల్షియం ఆక్సలేట్ రాళ్లు వచ్చే ప్రమాదం ఉన్నవారు ఈ కింది ఆహారాలను పరిమితంగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వాటిలో పాలకూర, బీట్‌రూట్, బాదం, వేరుశెనగ, చాక్లెట్, అధిక ఉప్పు, ప్రాసెస్ చేసిన ఆహారాలు, ప్యాక్ చేసిన స్నాక్స్, చక్కెర ఎక్కువగా ఉండే పానీయాలు, వీటిని కూడా తగ్గించడం మంచిది.కిడ్నీ సమస్యలు ఉన్నవారు వైద్యులు లేదా పోషకాహార నిపుణులు సూచించిన ఆహారాన్నే పాటించాలి. సాధారణంగా తగినంత నీరు తాగడం, తాజా పండ్లు, తక్కువ ఆక్సలేట్ ఉన్న కూరగాయలు, తృణ ధాన్యాలు, అవసరమైన మోతాదులో ప్రొటీన్ తీసుకోవడం మంచిది. అలాగే ఉప్పు వినియోగాన్ని తగ్గించి, ప్యాక్ చేసిన, ప్రాసెస్ చేసిన ఆహారాలకు దూరంగా ఉండాలి. వైద్యుల సూచనల మేరకు ఆహారం తీసుకోవడమే కిడ్నీల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఉత్తమ మార్గం అని చెప్పవచ్చు.



## ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారికి ఎంతో మేలు చేసే వాకింగ్.. ఎలా పనిచేస్తుందంటే..

ఫ్యాటీ లివర్ సమస్య ప్రస్తుతం చాలామందిలో కనిపిస్తోంది. అధిక బరువు, మధుమేహం, కొలెస్ట్రాల్ పెరగడం, శారీరక శ్రమ లేకపోవడం వంటి జీవనశైలి కారణాలతో కాలేయంలో కొవ్వు పేరుకుపోతుంది. ఈ సమస్యను నియంత్రించడానికి ఆహారంలో మార్పులతో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం కూడా ముఖ్యమే. అయితే ఖరీదైన వర్కౌట్స్ చేయాల్సిన అవసరం లేకుండా రోజువారీ వేగవంతమైన నడకతోనే కాలేయ ఆరోగ్యానికి ప్రయోజనం పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. క్రమం తప్పకుండా బ్రిస్క్ వాకింగ్ చేయడం వల్ల శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకునే సామర్థ్యం పెరుగుతుంది. నడిచేప్పుడు కండరాలు ఎక్కువ గ్లూకోజ్, శక్తిని ఉపయోగిస్తాయి. దీనివల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడి రక్తంలో చక్కెర నియంత్రణకు సహాయపడుతుంది. అలాగే కాలేయంలో కొవ్వు నిల్వ అవడానికి కారణమయ్యే కొన్ని మెటబాలిక్ సమస్యలను తగ్గించడంలో ఇది ఉపయోగపడుతుంది. నొప్పులు, వాపులు తగ్గేందుకు..

వేగంగా నడవడం వల్ల శరీరం ఎక్కువ శక్తిని ఖర్చు చేస్తుంది. దీంతో కాలక్రమేణా శరీరంలో నిల్వ ఉన్న కొవ్వును ఉపయోగించుకునే అవకాశం పెరుగుతుంది. అలాగే కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరచడంలో, శరీరంలో వాపును తగ్గించడంలో కూడా క్రమం తప్పకుండా వ్యాయామం

సహాయపడుతుంది. ఇవన్నీ ఫ్యాటీ లివర్‌కు సంబంధించిన ముఖ్యమైన కారకాలను నియంత్రించడంలో ఉపయోగపడతాయి. కాలేయ ఆరోగ్యం కోసం వారానికి 150 నుంచి 300 నిమిషాల మోస్తరు తీవ్రత కలిగిన శారీరక శ్రమ చేయాలని సూచిస్తున్నారు. అంటే రోజుకు సుమారు 30 నుంచి 45 నిమిషాల పాటు ఎక్కువ రోజులు బ్రిస్క్ వాకింగ్ చేయవచ్చు. ప్రస్తుతం వ్యాయామం చేయని వారు మొదటి రోజే ఎక్కువసేపు నడవాల్సిన అవసరం లేదు. తక్కువ సమయంతో ప్రారంభించి, క్రమంగా నడక సమయం, వేగాన్ని పెంచుకోవచ్చు. రోజువారీ జీవితంలో చిన్నచిన్న మార్పులు కూడా శారీరక శ్రమను పెంచుతాయి. లిఫ్ట్‌కు బదులుగా మెట్లు ఉపయోగించడం, పని మధ్యలో కొద్దిసేపు నడవడం, భోజనం తర్వాత నడవడం వంటి అలవాట్లు మొత్తం శారీరక కదలికను పెంచుతాయి.

## వారమంతా కదలకుండా, వారాంతాల్లో క్రీడలు ఎక్కువగా ఆడుతున్నారా.. అయితే జాగ్రత్త..

వీకెండ్ వచ్చిందంటే క్రికెట్, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్ లేదా ట్రెక్కింగ్‌కు వెళ్లడం చాలామందికి ఇష్టం. వారంలో ఎక్కువ సమయం డెస్క్ ముందు కూర్చుని పనిచేసే వారు కూడా శని, ఆదివారాల్లో ఒక్కసారిగా ఎక్కువ శారీరక శ్రమ చేస్తుంటారు. అయితే వారమంతా పెద్దగా కదలకుండా, ఒక్కసారిగా శరీరంపై అధిక ఒత్తిడి పెడితే క్రీడా గాయాల ముప్పు పెరుగుతుంది. ఆర్థోపెడిక్ క్లినిక్‌లకు వీకెండ్ తర్వాత వచ్చే అనేక కేసుల్లో ఇదే సాధారణ కారణంగా కనిపిస్తోంది. వీకెండ్ స్పోర్ట్స్ ఆడే వారిలో చాలామంది ఆరోగ్యంగా, చురుగ్గా ఉండే ఉద్యోగులే. సమస్య ఫిట్‌నెస్ పూర్తిగా లేకపోవడం కాదు.. వారంలో క్రమం తప్పకుండా శారీరక కదలికలు లేకపోవడమే. ఎక్కువసేపు కూర్చున్న తర్వాత ఒక్కసారిగా వేగంగా పరుగెత్తడం, దూకడం, మలుపులు తిరగడం, దిశ మార్చడం వంటి కదలికలు చేస్తే కండరాలు, టెండన్లు, లిగమెంట్లు, కీళ్లపై అధిక ఒత్తిడి పడుతుంది. ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్ వంటి క్రీడల్లో ఒక్కసారిగా దిశ మార్చడం వల్ల మోకాలిపై ఎక్కువ ఒత్తిడి పడుతుంది. ముఖ్యంగా ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్‌లో ఏసీఎల్ వంటి మోకాలి లిగమెంట్ గాయాలు సంభవించే అవకాశం ఉంటుంది. బ్యాడ్మింటన్, టెన్నిస్ వంటి చేతులను పైకి ఎత్తి ఆడే క్రీడల్లో భుజంలోని రొటేటర్ కఫ్‌పై ఒత్తిడి పెరిగి స్ట్రెయిన్ వస్తుంది. రన్నింగ్, ట్రెక్కింగ్ సమయంలో అసమతలమైన నేలపై అడుగు తప్పితే చీలమండ బెణికే అవకాశం ఉంటుంది. మునుపటి సామర్థ్యం ఉండదు..

ఈ గాయాలు రావడానికి తప్పనిసరిగా పెద్దగా పడిపోవడం లేదా ఎవరికైనా ఢీకొనడం అవసరం లేదు. ఒక్కసారిగా మలుపు తిరగడం, సరిగ్గా ల్యాండ్ కాకపోవడం లేదా అలసట వచ్చిన తర్వాత కూడా మరోసారి అదే కదలిక చేయడం వల్ల కూడా గాయం సంభవిస్తుంది. వయస్సు పెరిగేకొద్దీ ఈ సమస్య మరింత స్పష్టంగా కనిపిస్తుంది. ముఖ్యంగా 30ల చివరి దశ, 40లలో ఉన్న చాలామంది చిన్నతనంలో క్రికెట్, బ్యాడ్మింటన్ లేదా ఫుట్‌బాల్ ఆడినప్పటికీ ఉద్యోగం, కుటుంబ బాధ్యతల కారణంగా క్రమం తప్పకుండా ఆడటం మానేస్తారు. తర్వాత ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టి మళ్లీ అదే క్రీడలను ఉత్సాహంగా ప్రారంభిస్తారు.



# గోగితా చిక్వాడ్జే దర్శకత్వంలో వారణాసి మేకింగ్ వీడియో




దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'వారణాసి'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. మహేశ్ బాబు, ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ వంటి స్టార్ కాస్ట్‌తో తెరకెక్కుతున్న ఈ గ్లోబల్ అడ్వెంచర్‌పై రోజుకో ఆసక్తికరమైన వార్త బయటకు వస్తోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మేకింగ్‌పై ఓ ఇంట్రెస్టింగ్ విషయం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రాజమౌళితో పాటు మరో దర్శకుడు కూడా 'వారణాసి' ప్రాజెక్ట్‌లో భాగమయ్యారనే వార్త ఆసక్తిని పెంచుతోంది. అయితే ఆయన ప్రధాన సినిమాకు దర్శకత్వం వహించడం లేదు. 'వారణాసి' ఎలా రూపుదిద్దుకుంటోంది? రాజమౌళి టీమ్ ఎలాంటి కష్టపడుతోంది? నటీనటులు ఎలాంటి వర్క్‌షాప్స్‌కు హాజరయ్యారు? భారీ సెట్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు ఎలా తెరకెక్కుతున్నాయి? వంటి అంశాలను చూపించే ప్రత్యేక మేకింగ్ డాక్యుమెంటరీని రూపొందించే బాధ్యతను ఆయన తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేకింగ్ డాక్యుమెంటరీ కోసం జార్జియాకు చెందిన దర్శకుడు గోగితా చిక్వాడ్జేను ఎంపిక చేసినట్లు సమాచారం. డాక్యుమెంటరీ చిత్రీకరణలో అనుభవం ఉన్న ఆయన.. 'వారణాసి' ప్రీ-ప్రొడక్షన్ దశ నుంచే తన కెమెరాలతో ఈ ప్రయాణాన్ని రికార్డ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. నటీనటుల వర్క్‌షాప్స్, పాత్రల కోసం వారు చేస్తున్న ప్రత్యేక శిక్షణ, భారీ సెట్స్ నిర్మాణం, షూటింగ్ ప్రక్రియ, యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ వంటి అనేక కీలక అంశాలను ఈ డాక్యుమెంటరీలో చూపించనున్నట్లు సమాచారం. సాధారణంగా సినిమా విడుదలకు ముందు లేదా షూటింగ్ చివరి దశలో మేకింగ్ వీడియోలను రూపొందిస్తుంటారు. కానీ 'వారణాసి' విషయంలో మాత్రం సినిమా రూపకల్పన ప్రారంభమైనప్పటి నుంచే మేకింగ్‌ను డాక్యుమెంట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో రాజమౌళి ఆలోచనా విధానం, ప్రీ-ప్రొడక్షన్‌లో ఆయన చేసే ప్లానింగ్, నటీనటుల ప్రిపరేషన్, భారీ స్థాయిలో విజువల్స్‌ను రూపొందించే విధానం వంటి విషయాలను ప్రేక్షకులు మరింత దగ్గరగా చూసే అవకాశం ఉంటుంది. రాజమౌళి సినిమాల మేకింగ్‌కు ప్రత్యేకమైన క్రేజ్ ఉంటుంది. 'బాహుబలి' చిత్రానికి సంబంధించిన మేకింగ్ కంటెంట్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. అలాగే 'ఆర్‌ఆర్‌ఆర్'కు సంబంధించిన మేకింగ్ వీడియోలు, షూటింగ్ విశేషాలు కూడా సోషల్ మీడియాలో భారీగా వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో 'వారణాసి' మేకింగ్ డాక్యుమెంటరీని మరింత భారీ స్థాయిలో రూపొందిస్తు న్నట్లు తెలుస్తోంది. సినిమా వెనుక ఉన్న అసలు శ్రమను, రాజమౌళి విజన్‌ను, అంతర్జాతీయ స్థాయిలో ప్రాజెక్ట్‌ను రూపొందిస్తున్న విధానాన్ని ఇందులో చూపించనున్నట్లు సమాచారం. మేకింగ్ డాక్యుమెంటరీకి కూడా గ్లోబల్ స్థాయిలో మంచి డిమాండ్ ఏర్పడే అవకాశం ఉందని చిత్ర వర్గాలు భావిస్తున్నట్లు టాక్. .



# డిసి ఆద్యంతం అద్భుతంగా ఉంది



నటుడు మహేశ్ బాబు రివ్యూ

లోకేశ్ కనగరాజ్, వామికా గబ్బి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'డీసీ' ఇటీవల విడుదలైన ప్రశంసలు అందుకుంటోంది. తాజాగా స్టార్ హీరో మహేశ్ బాబు 'డీసీ' చిత్రానికి శుభాకాంక్షలు తెలిపారు. ఎక్స్ వేదికగా తన రివ్యూ ఇచ్చారు. చాలా వినూత్నమైన, అద్భుతమైన చిత్రం. చాలా బాగుంది. ప్రతి అంశం నచ్చింది. ఈ సినిమా కోసం వర్క్ చేసిన వారందరికీ అభినందనలని పోస్ట్ పెట్టారు. ఈ పోస్ట్‌ను దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ రీషేర్ చేస్తూ మహేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. 'మీ పోస్ట్ నిజంగా చాలా సంతోషాన్నిచ్చింది. మీరు డీసీని చూడటం, దీన్ని అభినందించడం చాలా ప్రత్యేకంగా అనిపిస్తోంది. మీ ప్రేమకు, కామెంట్స్‌కు ధన్యవాదాలు' అని రిప్లై ఇచ్చారు. దర్శకుడిగా తనదైన ముద్రవేసిన లోకేశ్ కనగరాజ్‌లో నటుడు కూడా ఉన్నారు. పలు చిత్రాల్లో ఆయన తళుక్కున మెరిశారు. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రమే 'డీసీ'. ఇటీవల విడుదలై పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. 'డీసీ' చూశాను. సినిమాను ప్రేమించే ప్రతి ఒక్కరూ ఈ చిత్రాన్ని తప్పకుండా చూడాలి. చిత్రబృందానికి అభినందనలు. దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ చాలా గొప్పగా తీశారు. అనిరుధ్ నిజంగా అద్భుతం చేశారు. లోకేశ్ కనగరాజ్ హీరో పాత్రలో ఒదిగిపోయారని అల్లు అర్జున్ ప్రశంసించారు.

# చిరంజీవి పాత్రను ఎలివేట్ చేసేలా బాబీ సినిమా



మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మరో క్రేజీ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి మరోసారి కలిసి పనిచేస్తుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. చిరంజీవి కెరీర్‌లో 158వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ మూవీకి సంబంధించిన తాజా అప్‌డేట్ ఇప్పుడు మెగా అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. భారీ యాక్షన్ షెడ్యూల్‌లో భాగంగా కీలకమైన పోరాట సన్నివేశాలను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్స్ రామ్,లక్ష్మణ్ మాస్టర్స్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ఫైటర్లతో ఈ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. సినిమాలో యాక్షన్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉండటంతో ఈ సన్నివేశాలను అత్యంత భారీ స్థాయిలో రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. చిరంజీవి అభిమానులను ఆకట్టుకునేలా యాక్షన్ ఎపిసోడ్స్‌ను డిజైన్ చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇక ఈ సినిమా నుంచి మరో క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. ప్రస్తుతం జరుగుతున్న యాక్షన్ షెడ్యూల్ పూర్తయిన తర్వాత వచ్చే వారం నుంచి స్పెషల్ సాంగ్ షూటింగ్ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ఈ పాటలో చిరంజీవి పూర్తిగా స్టైలిష్ లుక్‌లో కనిపించనున్నారట. ఈ స్పెషల్ సాంగ్ కోసం మెగాస్టార్ లుక్‌ను ఇప్పటికే లాక్ చేసినట్లు సమాచారం.

చిరంజీవి ఎనర్జీకి తగ్గట్టుగా పాటను డిజైన్ చేస్తున్నారని, తెరపై ఆయన స్టైలిష్ అవతార్ అభిమానులను మెస్మరైజ్ చేయడం ఖాయమని చిత్ర వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# రాముడి సుగుణాలు కనిపించాలంటే



రావణుడి పాత్ర బలంగా ఉండాల్సిందే: యశ్

కన్నడ స్టార్ యశ్ ప్రస్తుతం 'టాక్సిక్', 'రామాయణ' చిత్రాలతో వార్తల్లో నిలుస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'రామాయణ' గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. రావణుడి పాత్రకి ఎందుకు ఓకే చెప్పారో వెల్లడించగా.. ఆ సమాధానం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది.

రాముడి మంచితనాన్ని, సుగుణాలను చూపించాలంటే రావణుడి పాత్రలో బాగా నటించాలి. నేను విలన్ పాత్రలకు న్యాయం చేయగలను. మంచి పాత్రలు చేసినా నావంతు ప్రయత్నం తప్పకుండా చేస్తాను. 'రామాయణ' కోసం మేమంతా ఇగోని పక్కన పెట్టాం. బెస్ట్ టీమ్‌తో కలిసి పనిచేస్తున్నాం. రామాయణం గురించి ప్రతి ఒక్కరికీ తెలిసే ఉంటుంది. నేను చిన్నప్పుడు మా తాత చెబితే ఒకలాగా ఊహించుకునే వాడిని. టీవీలో, సినిమాల్లో చూసిన తర్వాత ఆ ఊహ మారింది. అందరికీ తెలిసిన కథైనప్పటికీ దాన్ని కొత్తగా చూపించగలగాలి. అలా అని మతపరమైన భావాలను దెబ్బతీయకూడదు. ఇది చాలా కష్టమైన పని. నా స్నేహితుడు నమిత్ మల్హోత్రా ఈ సినిమా కోసం బాగా రిస్క్ తీసుకుంటున్నారు. ప్రేక్షకులు దీన్ని ఆదరిస్తారని నమ్ముతున్నానని యశ్ పేర్కొన్నారు. నితీశ్ తివారి దర్శకత్వంలో ముస్తాబైన ఈ బహుభాషా చిత్రంలో శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్ నటించగా.. సీత పాత్రను సాయిపల్లవి పోషించారు. యశ్ ఇందులో రావణుడి పాత్ర పోషిస్తూనే నమిత్ మల్హోత్రాతో కలిసి నిర్మించారు. ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుండగా.. 'రామాయణ: పార్ట్ 1' ఈ దీపావళికి విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా ఇటీవల ట్రైలర్‌ని విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇక, యశ్ మరో సినిమా 'టాక్సిక్'.. ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది గీతూ మోహన్‌దాస్ తెరకెక్కించిన ఈ మూవీలో కియారా అడ్వాణీ, నయనతార, రుక్మిణీ వసంత్, హ్యూమా ఖురేషీ, తారా సుతారియా తదితరులు కీలక పాత్రలు పోషించారు.

# పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్తున్న విశ్వనాథ్ అండ్ సన్స్




సూర్య హీరోగా నటించిన తాజా చిత్రం 'విశ్వనాథ్ అండ్ సన్స్' తెలంగాణ బాక్సాఫీస్ వద్ద ఊహించని రీతిలో దూసుకెళ్తోంది. విడుదలైన తొలి రోజు నుంచే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకున్న ఈ సినిమా..

తొలి వీకెండ్‌లోనూ అదే జోరును కొనసాగించింది. ముఖ్యంగా నైజాం ఏరియాలో ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి భారీ స్పందన లభిస్తోంది. వీకెండ్‌లో భాగంగా ఆదివారం మూడో రోజు నైజాం ప్రాంతంలో 'విశ్వనాథ్ అండ్ సన్స్' రూ.5.2 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాల సమాచారం. దీంతో తొలి మూడు రోజుల్లో నైజాంలో ఈ సినిమా మొత్తం రూ.14 కోట్ల గ్రాస్ మార్కును అందుకుంది. మొదటి మూడు రోజుల్లోనే ఈ స్థాయి వసూళ్లు రావడం సినిమాపై ఉన్న క్రేజ్‌ను తెలియజేస్తోంది. దేశవ్యాప్తంగా ఈ చిత్రానికి అత్యుత్తమంగా స్పందించిన ప్రాంతంగా నైజాం నిలిచినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

వీకెండ్‌లో భారీ వసూళ్లు సాధించిన 'విశ్వనాథ్ అండ్ సన్స్'.. సోమవారం నాటికి జీఎస్టీ మినహాయించి బ్రేక్ ఈవెన్ టా÷-గ్గ÷ట్‌ను అందుకునే అవకాశం ఉందని సమాచారం. ఇదే జోరు వర్కింగ్ డేస్‌లోనూ కొనసాగితే నైజాం డిస్ట్రిబ్యూటర్లకు మంచి లాభాలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.ప్రధాన బలంగా నిలుస్తున్నాయి.